WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, డిసెంబర్ 1, 2024 | సంపుటి - 21 | సంచిక 73 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

### ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్

**ఆసిఫాబాద్, నవంబర్ 30 (నినాదం):**

ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్,



నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్,

▸▸తరువాయి 2లో



## రెండు రాంపుల నడుమ 'దారి' పంచాయతీ

- మా వైపు నుంచి లారీలు తిప్పొద్దని చీమలపాడు గ్రామస్తుల మంకుపట్టు
- హద్దులు దాటారు... గోతులు పెట్టారు.. ఇసుకు తోడారని ఆరోపణ
- పోలీసుల దృష్టికి దారి గొడవ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో రెండు ఇసుక ర్యాంపుల నడుమ దారి గొడవ తలెత్తింది. వీరాపురం ర్యాంపుకు సంబంధించిన లారీలు తమ వైపు నుంచి నడవద్దంటూ చీమలపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు సంఘటన ప్రాంతానికి వెళ్లి ఆరా తీశారు. చర్ల మండలంలో ప్రస్తుతం నడుస్తున్న వీరాపురం ఇసుక ర్యాంపు... త్వరలో ప్రారంభం కానున్న చీమలపాడు ఇసుక ర్యాంపు కమిటీల నడుమ దారి వివాదం తలెత్తింది. రెండు ఇసుక ర్యాంపుల వాళ్ళు కలిసి చర్చించుకొని దారి సమస్య పరిష్కరించుకోవాల్సి ఉండగా రెండు గ్రామాల ప్రజలు పంతాలకు, పట్టింపులకు పోవడంతో వివాదం ముదిరి చివరకు దారి పంచాయతీ పోలీసుల వరకు వెళ్ళింది.

2లో..

## రుణమాఫీపై కేసీఆర్, మోడీ

# చర్చకు సిద్ధమా



## రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

### ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు...

- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30 (నినాదం):**

రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడిరచారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు.

▸▸తరువాయి 2లో

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు.



## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

### ఏఈఈ నిఖేష్ కుమార్ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైనే

**హైదరాబాద్, నవంబర్ 30 (నినాదం):**

తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి.

▸▸తరువాయి 2లో



## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది.

2లో..

## పిఎల్‌జిఏ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో జరుపుకుందాం

### ప్రజలకు మావోయిస్టు పార్టీ పిలుపు



**స్టేట్ బ్యూరో, నినాదం:**

పిఎల్‌జి ఏ 24 వ వార్షికోత్సవాలను విప్లవత్సాహంతో జరుపుకోవాలని ప్రజలకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది. పీ.ఎల్.జీ.ఏ. 24వ వార్షికోత్సవాలను 2024 డిసెంబర్ 2 నుండి 8 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విప్లవోత్సాహంతో జరుపుకుందాం! ప్రజాపునాదిని, స్వీయాత్మక శక్తులను పెంచుకుందాం. పార్టీ, పీ. ఎల్.జీ.ఏ., ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం, అభివృద్ధి చేద్దాం! విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'కగార్' విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని తిప్పికొడుదాం! 2024 డిసెంబర్ 2 నాటికి పీ.ఎల్.జీ.ఏ.

2లో..



## డీప్ ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

### డీప్ ఫేక్‌ల వల్ల విపరిణామాలు

### ఏఐ టెక్నాలజీని చెడు కోసం వినియోగిస్తున్నారు

- సెలెబ్రిటీల పరువు తీయడానికి వాడుకుంటున్నారు
- కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి డీప్ ఫేక్ ల ఉపయోగం
- ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి
- డేటా సైన్స్ సమిట్‌లో కీలక అంశాలు

**హైదరాబాద్, నవంబర్ 30 (నినాదం):**

మారిన టెక్నాలజీతో పాటు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకొని డీప్ ఫేక్ వీడియోలను రూపొందిస్తూ కొందరు ఫేక్ వీడియోలను తయారు చేస్తున్నాయి. అయితే ఇలాంటి వీడియోలను అడ్డుకునే అవసరం వచ్చిందని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి చెప్పుకొచ్చారు.ప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, మంచి కోసం ఉపయోగించాల్సిన ఏఐ టెక్నాలజీలను చెడు కోసం వినియోగిస్తున్నారని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో డేటా సైన్స్ సమిట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఐపీఎస్ అధికారులు, ప్రొఫెసర్లు, ఏఐ నిపుణులు నవంబర్ 29న నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులను దెబ్బతీయడం కోసం డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారని, ఏఐ ద్వారా ముఖాలను మార్చడం, సెలెబ్రిటీల వాయిస్ తో ఇతర వ్యాఖ్యలు చేసేలా ఏఐ ద్వారా సృష్టించడం జరుగుతూ ఉన్నాయన్నారు సుధాకర్ ఉడుముల.

▸▸తరువాయి 2లో

## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

- హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్
- చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్
- రోజుకు 100పైగా కేసులు నమోదు
- న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

**హైదరాబాద్, నవంబర్ 30(నినాదం):**

గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు,



వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడిరచిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది.

▸▸తరువాయి 2లో





## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

**ఢాకా, నినాదం:**

ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది.

## 64లక్షల మందికి పింఛన్లు



### పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే

**5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం**

- 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం
- రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టాం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు కేటాయించాం
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం
- నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి

02

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

### కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి

- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- 9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు
- రెడ్ అలర్ట్ ప్రకటన

02



## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

## టీజీఎస్పీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.


## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్

అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేశ్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్ తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 –రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

## పి ఎల్ జి ఏ వార్షికోత్సవాలను విప్లవోత్సాహం తో జరుపుకుందాం



(ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం)కి 24 సంవత్సరాలు నిండుతాయి. 24 సంవత్సరాల వార్షికోత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు పీ.ఎల్.జీ.ఏ. వార్షికోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో జరపాల్సిందిగా రాష్ట్రంలోని విప్లవ ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధన కోసం ప్రజాయుద్ధం కొనసాగిస్తున్న పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. తెలంగాణలో శత్రువు కల్పించిన ప్రతికూల పరిస్థితుల నడుమ విప్లవోద్యమ ప్రజా పునాదిని బలోపేతం చేయడానికి గత సంవత్సర కాల రాజకీయ, నిర్మాణ, సైనిక కృషిలో భాగమైన పీ.ఎల్.జీ.ఏ. పార్టీ కమిటీలకు, శ్రేణులకు విప్లవ ప్రజానికానికి, సంఘాలకు, నాయకులకు, కార్యకర్తలకు, మిలిషియాలకు, అరెస్టు అయి భౌతికంగా, మానసికంగా వేధింపులను ధిక్కరించి, మొక్కవోని దీక్షతో దుర్భర జైల్ జీవితాన్ని అనుభవిస్తున్న విప్లవకారులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ మనస్ఫూర్తిగా విప్లవాభివందనాలు తెలియజేస్తున్నది. దేశ వ్యాప్తంగా విప్లవోద్యమ ప్రాంతాలంతటా కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థ సంఘటితపడి విప్లవోద్యమ ప్రాంతాలు దెబ్బతిని తాత్కాలికంగా వెనకంజ వేసిన మాట వాస్తవమే అయినప్పటికీ దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు పీడిత ప్రజలపై, ప్రత్యేకించి మహిళలపై, మత మైనార్టీలపై, దళితులపై, ఆదివాసీలపై దోపిడి దౌర్జన్యాలు, అణిచివేత తీవ్రమవుతూనే వున్నాయి. దోపిడి పీడనలు వున్నంత కాలం విప్లవాలను శాశ్వతంగా అణిచివేయడం అసాధ్యం. విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకాన్ని విఫలం చేద్దాం. ఆపరేషన్ కగార్ దాడిని ప్రతిఘటిస్తూ అసువులు బాసిన అమరుల త్యాగాలు, అసమాన ధైర్యసాహసాలు అనుసరణీయమైనది. అమరులు స్ఫూర్తితో దృఢంగా పోరాడుదాం. మన ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం సాధించిన విజయాల ఉత్సాహంతో 24వ పీ.ఎల్.జీ.ఏ. వార్షికోత్సవాలను జరుపుకుందాం. గెరిల్లా యుద్ధం ద్వారా కగార్ దాడులను తిప్పికొడుతూ మన పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను రక్షిక్షించుకుందాం. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించి అంతిమంగా సోషలిజాన్ని–కమ్యూనిజాన్ని సాధించే లక్ష్యంతో విప్లవోద్యమాన్ని పురోగమింప చేద్దాం.

# రుణమాఫీపై కేసీఆర్, మోడీ చర్చకు సిద్ధమా?



మొదటిపేజీ తరువాయి

2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నదు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిరచామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండిరచలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రి వర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. ''నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది,'' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ''ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు,'' అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. ''వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే'' అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. ''గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిరచాం,'' అని అన్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం



వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడిరచారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0–5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

## 64లక్షల మందికి పింఛన్లు



**అమరావతి:** అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు.


## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్



**చెన్నై, నినాదం:**

ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీఎం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.

# డీప్‌ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..



మొదటిపేజీ తరువాయి

సినీ నటుల దగ్గర నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఎవరినైనా సరే ఈ డీప్ ఫేక్ ల ద్వారా ఫేక్ వార్తలను సృష్టించడం వీలవుతుంది. ఒకప్పుడు డీప్ ఫేక్ లను గుర్తించడం కాస్త సులువుగా ఉండేది.. కానీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కారణంగా ఏది డీప్ ఫేక్, ఏది ఒరిజినల్ అని కనుగొనడం కష్టంగా మారిపోతోంది. ఏఐని మంచి కోసం ఉపయోగించకుండా చెడు కోసం ఉపయోగిస్తూ ఉండడమే ఈ పరిణామాలకు కారణమవుతోందన్నారు. సెలెబ్రిటీల పరువు తీయడానికి, కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు చేయడానికి, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారు. డేటా సైన్స్ సమ్మిట్‌ను బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ ఓవెన్ ప్రారంభించారు. కీనోట్ స్పీకర్ గా లారా బాల్డ్విన్, దక్షిణాసియా సైబర్ లీడ్, బ్రిటిష్ హై కమిషన్ వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియా నుండి మెయిన్ స్ట్రీమ్ మీడియాలోకి వచ్చేయడం కూడా ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు ఫేస్ బుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ కూడా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోషల్ మీడియా సైట్స్ 'ఇన్ బిల్ట్ డీప్ ఫేక్ డిటెక్షన్ అల్గారిథమ్' ను తీసుకుని వస్తే వీటిని కట్టడి చేయడం సులభం అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఈ డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి కాబట్టి బాధ్యత తీసుకోవాల్సింది కూడా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లదే. ఏఐ ని రెగ్యులేట్, ఎడ్యుకేట్, డిటెక్ట్ విషయంలో సమిష్టి కృషి అవసరం. భారతదేశంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఫ్యాక్ట్ చెకర్లు మిస్ ఇన్ఫర్మేషన్ కాంబాట్ అలయెన్స్ ను స్థాపించారు. ఇందులో భాగంగా డీప్ ఫేక్ అనాలసిస్ యూనిట్ ను కూడా తీసుకొచ్చారు. ఎవరికైనా డీప్ ఫేక్ మీద అనుమానాలు ఉంటే ఈ యూనిట్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. భారత్ లో ఫ్యాక్ట్ చెకింగ్ కు సరైన తోడ్పాటును అందించడం లేదు. మీడియా లిటరసీలో భాగంగా డీప్ ఫేక్ అంటే ఏమిటి, అవి ఎలాంటి ప్రమాదాలకు కారణమవుతాయి లాంటి వివరాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. లావోస్, కంబోడియా లాంటి దేశాల్లో కూర్చొని భారతదేశంలోని పిల్లలు కిడ్నాప్ అయ్యారు, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సైబర్ నేరగాళ్లు డీప్ ఫేక్ ఆడియో, వీడియోలను వాడుతూ మోసాలకు తెగబడుతూ ఉన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. డీప్ ఫేక్ లు ఎన్నో మోసాల్లో భాగమయ్యాయి, మీడియాలోకి చొచ్చుకొస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను మార్చే ప్రమాదం కూడా ఉంది. డీప్ ఫేక్ లను వాడి అసభ్యకరమైన వీడియోలను కూడా సృష్టిస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా మన వీడియోలను ఎవరైనా డీప్ ఫేక్ చేశారా అని కూడా తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం మనకు వచ్చింది. ముఖ్యంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. డీప్ ఫేకింగ్ రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమవుతుంది. ఆర్థికంగా కూడా చాలా ఎంతో మందికి ఇబ్బందులు ఎదురవుతాయి. డీప్ ఫేక్ కారణంగా అటు మంచి, ఇటు చెడు.. రెండూ ఉన్నాయి. రజనీకాంత్ హీరోగా నటించిన వేట్టయాన్ సినిమాలో మలేషియా వాసుదేవన్ పాడినట్లుగా ఏఐ ద్వారా సృష్టించారు. ఇది వాసుదేవన్ కుటుంబం అంగీకారంతో జరిగింది. కానీ అన్ని సందర్భాల్లో ఇలాగే ఉండదు. కొందరు దురుద్దేశపూరితంగా కూడా వ్యవహరించే అవకాశం ఉంది. మంచి ఉద్దేశ్యంతో చేస్తే ఎలాంటి తప్పు లేదని గుర్తుంచుకోవాలి. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఏఐ ద్వారా ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. ఏఐను ఉపయోగించడంలో ప్రవర్తనా నియమావళి చాలా ముఖ్యం. ఏఐ మేకర్స్ కూడా ఇన్ బిల్ట్ డిటెక్షన్ ను తీసుకుని రావాలి. మీడియాకు చెందిన వారికి కూడా వీటిపై సరైన అవగాహన కల్పించాలి. డీప్ ఫేక్ విజువల్స్ ఉండే లోపాలను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన తీసుకుని రావాలి. హైవ్, హియా వంటి డీప్ ఫేక్ టూల్స్ గురించి తెలియజేయాల్సి ఉంటుంది. సోషల్ మీడియా దిగ్గజాలు, ప్రభుత్వాలు, ఫ్యాక్ట్ చెకర్స్ కలిసి పోరాటం చేస్తేనే డీప్ ఫేక్ తో సమస్యలను అడ్డుకోడానికి వీలవుతుంది.

# యూనిఫాం ధరిస్తే గర్వపడాలి..

- సీసీ అంబర్ కిషోర్ ఝా
- ట్రైనింగ్ పూర్తిచేసుకున్న 578 కానిస్టేబుళ్ళతో భేటీ..
- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్స్..




**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):** పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలలు ట్రైనింగ్ పూర్తి చేసుకొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మూడు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా, 43 మంది మహిళ ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు వున్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తు పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు, వెస్ట్‌జోన్‌కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా, మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించారు. నూతన పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ సీపీ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమన్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒతిళ్ళు వచ్చినా కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, ఏవో రామకృష్ణ, ఏసీపీ అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌తోపాటు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబానికి చేయూత



**చౌటుప్పల్, నవంబరు 30 (నినాదంన్యూస్):** జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో 104 సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించి అనారోగ్యంతో మరణించిన కొప్పులు రమేష్ కుటుంబాన్ని పలువురు చేయూత అందించారు. నిరుపేద అయిన రమేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉండటానికి జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్. యశోద,కార్యాల య సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ,రాష్ట్రస్థాయి 104 సిబ్బంది కలసి అందించిన ఆర్థిక సహాయాన్ని రమేష్ పిల్లలపేరుపై పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డిపాజిట్ రూ. 1,50,000,వారి భార్య సునీతకు ఇన్సూరెన్స్ చేయించారు. వాటికి సంబంధించిన బాండ్ పేపర్లను అందిస్తూ, రమేష్ అకాల మరణంతో నాడు యశోద మేడం పిలుపు మేరకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సునీతకు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వైద్యాధికారి డాక్టర్ కాటమరాజు, ఆరోగ్య విశ్లేషణ అవగాహన అధికారి వసంత,104 సిబ్బంది మహేష్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
I, GUROODU LAXMI PRASANNA (Old Name), R/o. H.No.3-11-268, Plot No.24, L.B.Nagar, K.V. RangaReddy Dist - 500074, T.S. have changed my name as **NOMULA LAXMI PRASANNA** (New Name), W/o. GOROODU SHIVAKUMAR REDDY for all future purposes.

# మహిళలకు 'మహాలక్ష్మి' కష్టాలు...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం మహిళలకు కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ బస్సులు రద్దీగా మారిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ఆర్టీసీ బస్సు మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్‌లు సైతం మహిళలతో సందడిగా మారుతున్నాయి. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం బస్టాండ్‌లో మహిళల పాట్లు అంతా ఇంతా కావనే చెప్పచ్చు. కార్తీకమాసం సందర్భంగా కాళేశ్వర క్షేత్రానికి నిత్యం మహిళలు ఆర్టీసీ బస్సుల్లో పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పోతున్నారు. కార్తీకమాసం చివరి రోజు కావడంతో శనివారం సాయంత్రం ఇలా ఆర్టీసీ బస్సుల కోసం మహిళలు నిరీక్షిస్తూ వచ్చిన బస్సుల్లో సీట్ల కోసం పరుగులు పెట్టారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు కష్టాలే తెచ్చిపెట్టాయని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

## 48వ రోజు..అన్నదానం



**కోదాడ(అనంతగిరి), నవంబర్ 30 (నినాదం న్యూస్):** తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజులపాటు కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా... అన్న దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు భద్రంరాజు వెంకటేశ్వర్ రావు - ప్రసన్నలక్ష్మి వ్యవహరించారు. . ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,ధరావత్ హుస్సేన్ నాయక్,వంగాల వెంకటేశ్వర్లు, మరియు ఈరోజు సుమారుగ దీక్షా స్వాములు, భక్తులు 180 మంది పాల్గొన్నారు .

## విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ నరేష్ రెడ్డిని కలిసిన మోతే శోభన్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** శనివారం ఉస్మానియా యూనివర్సిటీ వాకర్ అసోసియేషన్ నాయకులు మోతే శోభన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జి.నరేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు నాగేష్, పూర్ణ చందర్, వివేక్ రెడ్డి, శ్రీధర్, పవన్ కళ్యాణ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా' పై సెమినార్




**హైదరాబాద్,(నినాదం):** హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలోని విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 21ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధిం చడం ఎలా "అనే అంశంపై సెమి నార్ నిర్వహించారు.మెరిట్ సాధించ డానికి ఎలాంటి సరిహద్దులు ఉండవు అని 21 ఫస్ట్ సెంచరీ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్ అన్నారు. తెలం గాణ ఐఏఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ గురించి ఉదాహ రణగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాల యంలో 10ఏళ్లపాటు సేవలందిం చిన ఏకైక మహిళా అధికారిణిగా నిలిచారని ఆయన చెప్పారు. 21ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ యూపీఎస్సీ పరీక్షల్లో ప్రాథమిక పాఠశాల ప్రశ్నలు ఉంటాయని, క్లిష్టమైన ప్రశ్నలతో కూడుకున్నదనే అపోహను తొలగిం చాలని విద్యార్థులకు వివరిస్తూ, ప్రిపరేషన్ కోసం ఎన్సీఈఆర్టీ పుస్తకాల ఉపయోగ పడతాయని చెప్పారు. కళాశాల చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అవకాశాలు వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అకాడమీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, టీపీఓ డాక్టర్ జయప్రకాష్, గీతా అడ్వర్టైజింగ్ ఎండీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహాశీల్దార్



**కోదాడ(అనంతగిరి), నవంబర్ 30 (నినాదం న్యూస్):**అనంతగిరి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శనివారం స్థానిక తహాశీల్దార్ హిమబిందు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల బస చేసే గదులు మరుగుదొడ్లు, వంట గదిలో వండిన వంటలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదువుకొని సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

## పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఏసీపీ తిరుమల్




**భీమదేవరపల్లి నవంబర్ 30(నినాదం న్యూస్):** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖాజీపేట్ ఏసీపీ తిరుమల్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్లను ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయనకు ఎస్సైలు సాయిబాబు, దివ్య పుష్పగు చ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను ఆరా తీశారు. పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల వివరాలు, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గూర్చి ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలిం చారు. ఫిర్యాదు దారులతో పోలీస్ సిబ్బంది మర్యాదపూ ర్వకంగా ప్రవర్తించాలని, సమస్యల పరిష్కారానికి ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. నిజాయితీతో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఏసీపీ తిరుమల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.

## బంద్ విజయవంతం



**చింతపల్లి, నవంబర్30 (నినాదం న్యూస్):** గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యతలేని భోజనంతో విద్యార్థులు అస్వస్థతకు గురైతున్నాగాని ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ షంషుద్దీన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో విద్యాసంస్థల బందును నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వలవోజు శివ, నాయకులు ఎర్ర చిన్న పాల్గొన్నారు.


## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరణ



**కోదాడ, నవంబర్ 30 ( నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా రాణి శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్ గా పని చేశారు. శుక్రవారం జరిగిన పదోన్నతుల్లో ఆమె కోదాడ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపల్ గా నియామకపు ఉత్తర్వులు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు స్వాగతం పలికారు.

# అనుమానస్పదంగా స్టాఫ్ నర్స్ మృతి...

- యోధ ప్రైవేట్ హాస్పిటల్లో దారుణం
- మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వైద్యసేవలు అందించాల్సిన ఓ స్టాఫ్ నర్స్ అనుమానస్పద స్థితి మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చోటు చేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధ ప్రైవేట్ హాస్పిటల్ లో స్థాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న అప్సర భీ (30) అనే యువతి అనుమానస్పద స్థితిలోమృతి చెందడం కలకలం రేపుతోంది. మృతురాలి తల్లిదండ్రులు మదార్ సుల్తాన్ బీ కథనం ప్రకారం...ఆస్పత్రి ప్రారంభం నుంచి అప్సర బీ స్టాఫ్ నర్స్‌గా పని చేస్తుందని, రోజుమాదిరిగానే శుక్రవారం రాత్రి విధులు నిర్వహించేందుకు ఆస్పత్రికి వెళ్లిందన్నారు. శనివారం ఉదయం ఇద్దరు ఆస్పత్రి సిబ్బంది తమ ఇంటికి వచ్చి అప్సర బీ ఆరోగ్యం బాగా లేదని చెప్పడంతో తాము ఆస్పత్రికి వెళ్లగా అప్పటికి తమ కూతురు చలనం లేకుండా ఉందని, అత్యవసర చికిత్స ఉంటూ వరంగల్ ఆస్పత్రికి తీసుకెళ్లారని వారు వివరించారు. వరంగల్ ఆస్పత్రిలో అప్సర బీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారని వారు తెలిపారు. తమ కూతురు ఒంటిపై గాయాలు ఉన్నాయని, ఆస్పత్రిలోనే మృతి చెందిందని, తన కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయని వారు బోరున విలపించారు. తన కూతురును అన్యాయంగా చంపేశారని ఆరోపిస్తూ తమకు న్యాయం చేయాలని అప్సర బీ మృతదేహంతో ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యులు బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పెద్ద చెరువు ఆక్రమణలపై విచారణ

**ఆక్రమణలపై ఈసారైనా చర్యలు ఉండేనా...?**



**కోదాడ, నవంబర్ 30(నినాదం న్యూస్):** గత కొంతకాలంగా కోదాడ పెద్ద చెరువు ఆక్రమణలపై పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ప్రజల నుండి ఫిర్యాదులు అందడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ, మున్సిపల్ అధికారులు పెద్ద చెరువు ఆక్రమణలపై విచారణ చేపట్టారు. విచారణ అనంతరం జిల్లా కలెక్టర్కు నివేదికను అందజేస్తామన్నారు. ఇప్పటికైనా ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటారో, లేక ఎప్పటిలాగే అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారో వేచి చూడాలని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

**హుజురాబాద్ రైతు వేదికలో ఘనంగా రైతు పండుగ..**




**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం శనివారం మహబూబ్ నగర్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతుల పండుగ" కార్యక్రమాన్ని "తెలంగాణ ప్రభుత్వం రైతు-నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హుజురాబాద్ రైతు వేదికలో తీలకించిన హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రైతు సంక్షేమం కోసం మద్దతు ధర కల్పిస్తూ రుణమాఫీ చేసి తమ వైఖరిని స్పష్టం చేసిందని వారు అన్నారు. అంతేకాకుండా రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించి ఇచ్చిన మాట నిలబెట్టు కుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్ లంకదాసరి లావణ్య మేకల తిరుపతి యేముల పుష్పలత సందమల్ల బాబు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బండారి సదానందం తునికి రవి పెరుమాండ్ల భిక్షపతి దుబాసి బాబు సమ్మెట సంపత్ యండి చాంద్ పాషా లోకిని రాజుతో పాటు అగ్రికల్చర్ ఆఫీసర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడూరు స్వామి రెడ్డి గంటా కిరణ్ రెడ్డి పుల్ల రాధ కదారి తిరుమల సొల్లు సునిత బుర్ర రేణుకా నర్సింగ్ ఏనుగు తిరుపతి రెడ్డి ఉడుత ప్రణయ్ మేకల రాజ్ కుమార్ చిదురాల సునిత తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న మటన్ ధరలు..

### ఇష్ట రాజ్యంగా పెంచుతున్న ధరలు...
### మేకలు తక్కువ ధర, మాంసానికి ఎక్కువ ధర

- మాంసం ధరను ఇష్టారాజ్యంగా పెంచుతున్నది ఎవరు.?
- కోదాడలో మాంసం మాఫియాపై అధికారులకు పట్టింపు లేదా...?
- సామాన్యులకు అందకుండా పెంచుతున్న మాంసం ధరలు
- నాణ్యతలేని మాంసం విక్రయాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

**పండుగలు పబ్బాలకో, వారానికోసారి లేదా సెలవు రోజుల్లో కొనుగోలు చేస్తున్న మటన్ నాణ్యత ఎంత.?" అని కోదాడ పట్టణవాసులు ప్రశ్నించుకుంటే సరైన సమాధానం దొరకదనే చెప్పాలి.కొన్నాళ్లు గడిస్తే మాంసం కొనలేని, తినలేని పరిస్థితి వస్తుంది. ఇప్పటికి పేదలు, మధ్యతరగతి ప్రజలకు మాంసం ధరలు షాక్ కొడుతున్నాయి. దీనికి తోడు కొన్ని చోట్ల విక్రయిస్తున్న మాంసం పొట్టేలుదో, గొర్రెదో, మేకదో అనారోగ్యంతో ఉన్న వాటిదో తెలియని పరిస్థితి. చనిపోయేవాటిని కూడా విక్రయానికి వినియోగిస్తున్నానే విమర్శలు వినిపిస్తున్నాయి.**



**కోదాడ, నవంబర్ 30(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే కోదాడ పట్టణంలో మాంసం ధరలు ఏకంగా 40 నుంచి 50శాతం ఎక్కువ, ఇక్కడి వ్యాపారులు సిండికేటుయి అడ్డగోలుగా ధరలు పెంచుతూ పోతున్నారు. దీనిని నియంత్రించే అధికారం ఎవ్వరికీ లేదా అనే ప్రశ్న ఉత్పన్నమువు తోంది. నిబంధనలు పాటించకుండా ప్రజారో గ్యాన్ని పణంగా పెడుతూ ధనార్జనే ధ్యేయమ న్నట్టు కొందరు వ్యాపారులు వ్యవహరిస్తు న్నారు. అనారోగ్యం పాలైన గొర్రెలు, మేక లను కోని విక్రయిస్తున్నారు. కోదాడ పట్టణంలో మటన్ మాఫియా విజృంభణకు ఇవి ఉదాహరణలు, నిబంధనలు వారికి పట్టడం లేదు.

### మీరు తినే మేక మాంసం ఆరోగ్యవంతమైనదేనా..

ధర ఎక్కువ తీసుకుంటున్నప్పుడు నాణ్యమైన పొట్టేలు మాసం ఇవ్వాలి. అలా కాకుండా మేక గొర్రె మాంసం కూడా కిలో రూ. 800 నుంచి రూ.900 వరకు విక్రయిస్తున్నారు. వినియోగదారులు చూసేందుకు ఎదురుగా ఒక పొట్టేలు కట్టి పెట్టి దాదాపున గొర్రె, మేకల మాంసం విక్రయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. నిబంధనం ప్రకారం మాంసానికి వినియోగిస్తున్నా జీవం ఏదైనా అది ఆరోగ్యంగా ఉందా లేదా అని పశుసంవర్ధకశాఖ వైద్యులు పరీక్షించాలి. లేకపోతే ప్రొసెల్లోసిస్, ఆంత్రాక్స్ వంటి వ్యాధుల జారిన పడిన జీవాలను మాంసానికి వినియోగిస్తే అవి మనుషులకు సంక్రమించే ప్రమాదం ఉంది. అందుకే జీవాన్ని పరీక్షించిన తర్వాతే విక్రయించాలని నిబంధన పెట్టారు కానీ ఈ నిబందన ఎక్కడా అమలు కావడం లేదు.

### అధిక ధరలతో సామాన్యులకు దూరం...

గత కొద్దిరోజులుగా ధరలు బాగా పెరుగుతూ వస్తుండటంతో సామాన్యులు మటన్ కొనాలంటే జంకుతున్నారు. మేక మాంసం కొనే స్థోమత లేక చికెన్లోతో సరిపెట్టుకుం టున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అరకొరగా మాత్రమే మటన్ కొంటున్నారు. ధరలు భారీగా పెరగడంతో పేద, దిగువ, మధ్యత రగతి ప్రజలు మటన్‌కు దురవుతున్నారు. పట్టణాల్లో మాంసం విక్రయాలకు ఓ పద్ధతి లేకపోవడం వల్ల ఎవరికి వారుగా దుకాణాలు తెరచి వాళ్ళే మాంసం ఎక్కడినుండి తెస్తున్నారో తెలియ కుంగా విక్రయిస్తున్నారు. వీధుల్లో నిబంధ నలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. పలు వురు వ్యాపారులు అత్యాశకు పోయి నాసిరకం, కల్తీ మటన్ విక్రయిస్తున్నారు. ఇటీవల కోదాడ పట్టణంలో మటన్ దుకాణం ఎదుట వేలాడదీసిన మేక మాంసాన్ని కుక్కలు పీకుతున్న వీడియో వైరల్ గా మారింది. దీంతో స్పందించిన అధికారులు ఆ మటన్ దుకాణదారుడుకి ఫైన్ వేశారు. మళ్లీ యథా రాజా తథా ప్రజా అన్న విధంగా అదే మేక దట్టాలను అలాగే వేలాడతీస్తున్నప్పటికీ , వాటిపై ఈగలు దోమలు వాలి అపరిశుభ్రంగా ఉంటున్నప్ప టికీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో మటన్ వ్యాపారస్తులు తమ ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# తెలంగాణలో ప్రధాన పార్టీలకు పంచాయతీ పరీక్ష

సంపాదకీయం

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్లు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన ప్రక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎ. `లాన్ గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

# కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌కు పాతికేళ్లు..

- నేలరాలిన విప్లవ ధృవ తారలు
- అగ్రనేతల స్మారకంగా పీఎల్‌జీఏ ఆవిర్భావం
- డిసెంబర్ 2 నుంచి 9 వరకు వారోత్సవాలు
- అటవీ గ్రామాల్లో అలజడి సరిహద్దుల్లో హై అలర్ట్





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

భూమి, భుక్తి, తాడిత, పీడిత ప్రజల విముక్తి కోసం, సమ సమాజ స్థాపన కోసం ఆయుధం ఎత్తి అడవి బాట పట్టిన ఆ ముగ్గురు నేతలు నేలకొరిగి రేపటికి పాతికేళ్లు. అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో అన్ని తామై పని చేసిన కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి అలియాస్ శ్యామ్, ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి అలియాస్ మహేష్, ఉత్తర తెలంగాణ కార్యదర్శి శీలం నరేష్ 1999 డిసెంబర్ 2న ఉమ్మడి కరీంనగర్ జిల్లా (ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా) మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలం కొయ్యూరు అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు నేతలు ఒకే ఘటనలో నేల కొరగడం ఆ పార్టీని తీవ్రంగా కుంగదీసింది. సీపీఐ మావోయిస్టు పార్టీ ఈ సంఘటనతో తీరని నష్టాన్ని చవిచూసింది. అయితే కొయ్యూరు మృతవీరుల పోరాటానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) విప్లవోద్యమానికి రక్షణ కవచంగా నిలుస్తోంది.

### విప్లవోద్యమ చరిత్రలో ఆ ముగ్గురు..

దేశ విప్లవోద్యమ చరిత్రలో సాయుధ కమ్యూనిస్టు పోరాట సిద్దాంతాన్ని ఆ ముగ్గురు నేతలు అగ్రభాగాన నిలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు కు చెందిన నల్లా ఆదిరెడ్డి విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఎమర్జెన్సీలో జైలుశిక్షను సైతం అనుభవించి బయటకు వచ్చిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒక దశలో కేంద్ర కమిటీ కార్యదర్శి గణపతి స్థానానికి ఎదిగారు. ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి ఎంటెక్ చదువుతూ విప్లవాల పోరు బాట పట్టి కేంద్ర కమిటీ సభ్యులుగా ఎదిగారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాలకు చెందిన శీలం నరేష్ పాలిటెక్నిక్ చదువుతూ పీపుల్స్ వార్ లో చేరారు. కొయ్యూరు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన ముగ్గురు నేతలు కూడా పార్టీ నిర్మాణంలో కీలకంగా పని చేసిన వారే. గెరిల్లా దాడులు, ప్రజాస్వామ్య ఉద్యమ నిర్మాణంలో వీరి పాత్ర అత్యంత కీలకం అని చెప్పాలి. విముక్తి ప్రాంతంగా ప్రకటించే విధానాన్ని ఆదిరెడ్డి ప్రారంభించినట్లు ప్రచారంలో ఉంది.

### అగ్రనేతల స్మారకంగా పీఎల్‌జీఏ ఆవిర్భావం..

కొయ్యూరు ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత ప్రతి ఏటా డిసెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు మావోయిస్టు పార్టీ అమరవీరుల పీఎల్‌జీఏ( పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ గెరిల్లా) వారోత్సవాల నిర్వహిస్తోంది. అగ్రనేతల మరణానంతరం 2000లో డిసెంబర్ 2 నుంచి వీరి ప్రాణత్యాగాలు కీర్తిస్తూ పీఎల్‌జీఏ ఆర్మీని కూడా ఏర్పాటు చేశారు. వీరి త్యాగాన్ని గుర్తించిన పార్టీ వీరి స్మృత్యర్థం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం బేగంపేటలో 2004 నవంబర్ 13న మావోయిస్టులు స్మారక స్థూపాన్ని నిర్మించి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. దీంతో అమరవీరుల త్యాగాలు ఇక్కడ చిరస్మరణీయంగా నిలిచాయి.

### మావోల కదలికలపై అప్రమత్తం..

తెలంగాణ–చత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లో మావోల కదలికలు కనిపిస్తున్న దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంతో మావోల కార్యకలాపాలు తగ్గిపోవడంతో అడవుల్లో వారోత్సవాలు జరగడం లేదు. గత పదేళ్ల కాలంలో ఎక్కడా మావోయిస్టుల కదలికలు కన్పించకపోగా ఇటీవలి కాలంలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. దీంతో సరిహద్దు ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టి మావోయిస్టులు తెలంగాణలోకి అడుగుపెట్టకుండా చర్యలు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో భారీ కూంబింగ్ చేపట్టారు.

### తెలంగాణాను షెల్టర్ జోన్‌గా..

గత కొన్నేండ్లుగా చత్తీస్‌గఢ్‌లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్న మావోయిస్టు పార్టీ ఇటీవల అక్కడ నిర్బంధం పెరుగడంతో తెలంగాణాను షెల్టర్ జోన్‌గా మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఏడాది కాలంగా తెలంగాణాలోకి అడుగుపెట్టాలనే మావోయిస్టు ప్రయత్నాలను పోలీసులు భగ్నం చేస్తూనే ఉన్నారు. అయితే ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో నవంబర్ 22న అర్ధరాత్రి పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో ఉయిక రమేష్, ఉయిక అర్జున్ అనే ఇద్దరు అన్నదమ్ములైన గిరిజనులను మావోయిస్టులు గొడ్డళ్ళతో అతి కిరాతకంగా నరికి చంపారు. మావోయిస్టుల ఘాతకంతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వాజేడు మండల కేంద్రంలో ఒకే రోజు ఇద్దరు వ్యక్తులను మావోయిస్టులు హతమార్చడంతో ఏజెన్సీ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

### వారోత్సవాలపై పోలీసుల అప్రమత్తం..

డిసెంబర్ 2 నుంచి 9వరకు కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్రనేతల త్యాగాన్ని స్మరిస్తూ నిర్వహించే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మావోయిస్టు పార్టీ పిలుపుతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మావోయిస్టు కదలికలు ఉన్నట్లు సమాచారం ఉండటంతో పోలీసులు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈసారి తెలంగాణాలో పీఎల్‌జీఏ వారోత్సవాలు నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలియడంతో పోలీసులు అప్రమత్తమై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రభావిత ప్రాంతంలోని రాష్ట్ర సరిహద్దు పోలీసు స్టేషన్లకు భారీ భద్రత కల్పించారు

### అటవీ గ్రామాల్లో హై అలర్ట్..

పీఎల్‌జీఏ వారోత్సవాలు నేపథ్యంలో పోలీసులు అటవీ గ్రామాల్లో హై అలర్ట్ ప్రకటించినట్లు తెలుస్తోంది. మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఇంటలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామాల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. కొత్త వ్యక్తులు కనబడితే అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. ముఖ్యంగా చత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి నివాసముంటున్న గుత్తికోయలపై ఓ కన్ను పెట్టారు. గూడేలను తనిఖీలు చేస్తూ అప్రమత్తం చేశారు. యువత విప్లవోద్యమం వైపు మళ్లకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలోని యువకులకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లోని గ్రామాలపై నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో టార్గెట్లను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### సరిహద్దు గ్రామాల్లో అలజడి..

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల్లో అలజడి మొదలైంది. ఓ వైపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మావోయిస్టులు వాల్ పోస్టర్లు, బ్యానర్లు, కర పత్రాలు వేస్తుంటే మరోవైపు మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ యువజన సంఘం పేరుతో వాల్ పోస్టర్లు వెలువడంతో అటవీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది. ములుగు జిల్లా వాజేడులో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు వెలువగా, భద్రాద్రి కొత్తగూడెంలో మావోయిస్టులు బ్యానర్లు ఏర్పాట్లు చేసి వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునివ్వడం సంచలనంగా మారింది. ఏక్షణాన ఏం జరుగుతుందోనేనే ఆందోళన అటవీ గ్రామాల ప్రజల్లో నెలకొంది.

# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి

తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా

మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజు రోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే

మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ

మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు,

అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా,

సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే

ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# ఏమిటీ ఫెంగల్? ఎందుకు ఈ అలజడి?

తపాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడిరచారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్ట్రాల్లో వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు. ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది కావడం విశేషం. అంతకు ముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30 మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి. తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు. ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. !

# విభజన చట్టం హామీల అమలులో కేంద్రం

### కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

వరంగల్ : విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడిరచింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజేపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు.

# ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు

- కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం
- ఉప్పాడ తీరంపై తీవ్రం ప్రభావం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- కోత బారిన తీరప్రాంత గ్రామాలు
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రోడ్లపై నీరు కూడా నిలుస్తోంది. పెన్నానదిలోకి వర్షపు నీరు పెరుగుతోంది. తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్-మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడిరచింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా ఫెంగల్? తుపాన్?పై విపత్త నిర్వహణ శాఖ, జిల్లా కలెక్టర్లు, సీఎంఓ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. తుపాన్? కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందునుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలిచ్చారు. తుపాన్?పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరవేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీలో 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

- రెండు నెలలది కలిపి పంపిణీ చేస్తున్న అధికారులు
- సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ వెల్లడి

**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 88 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయ్యిందని సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ చెప్పారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారికి ఇవాళ రెండు నెలలది కలిపి చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా 21,400 మంది ఉన్నారని తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతువులకు వెంటనే పింఛను మంజూరు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.భర్త చనిపోయిన వారికి మరుసటి నెల నుంచే వితంతు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇతర జిల్లాల్లో పింఛన్ పంపిణీ నెట్?వర్క్? కారణంగా నిదానంగా జరుగుతోందని అన్నారు. డిసెంబర్? 1 ఆదివారం అయినందున శనివారం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సెర్ప్ సీఈవో వీర పాండియన్ వెల్లడిరచారు. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు



**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. ‘మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ’ అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. ‘మహాభారతం’ సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.


# తమిళనాడులో భారీ వర్షాల కారణంగా రహదారుల మూసివేత

- విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం



**చెన్నై, బెంగుళూరు, నవంబర్ 30 (నినాదం న్యూస్) :** నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఫెంగల్ తుఫాను ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి వ్యాప్తంగా ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు రాజధాని చెన్నైతోపాటు సమీపంలోని చెంగల్‌పేట్, కాంచీపురం, తిరువళ్లూరు, మైలాడుతురై, నాగపట్నం, తిరువావూర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షం, బలమైన గాలులకు విమాన కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడిరది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. చెన్నైకి రాకపోకలు సాగించే విమానాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఇండిగో తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది. వాతావరణం అనుకూలించిన తర్వాత విమాన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపింది. తుఫాను నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలు, కళాశాలలను మూసివేయాలని ఆదేశించింది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగలపట్టు జిల్లాల్లో అన్ని పాఠశాలలు, కళాశాలలను నేడు మూసివేయాలని ఆదేశించింది. స్పెషల్ క్లాసెస్ వంటివి తీసుకోవద్దని, పరీక్షలు కూడా రద్దు చేయాలని స్పష్టం చేసింది. భారీ వర్షం హెచ్చరికలతో ఇతర జిల్లాల్లోని కలెక్టర్లు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. ఇక భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజా రవాణా సేవలను సైతం ప్రభుత్వం నిలిపివేసింది. ఈస్ట్ కోస్ట్ రోడ్, పాత మహా బలిపురం రోడ్ సహా కీలక రహదారు లపై ప్రజా రవాణా సేవలను నిషేధించింది. తీర ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఈ మార్గాలపై తుఫాను వల్ల కలిగే నష్టాలను నివారించేం దుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరోవైపు చెన్నైలో భారీ వర్షం నేపథ్యంలో అండర్‌పాసలను అధికారులు మూసివేశారు. ఇదిలా ఉండగా.. తుఫాను నేపథ్యంలో ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేయడానికి అనుమతించాలని కంపెనీలను ప్రభుత్వం కోరారు.

## వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ




**ఢాకా, నవంబర్30 (నినాదం న్యూస్) :** దేశ రాజధాని ఢల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢల్లీలో అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఢల్లీలో గాలినాణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోద్కెంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోద్కెంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. వాయు కాలుష్యంతోపాటు ఢల్లీని పొగమంచు కమ్మేసింది. కన్నాట్ ప్రాంతం, ఇండియా గేట్, ఆనంద్ విహార్ ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# నేటి నుంచి ట్రాయ్ కొత్త రూల్స్ అమలు

**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** ప్రతి నెల ప్రారంభంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. అవి ధరలు పెంపు లేదా తగ్గింపు అవ్వచ్చు. ఏదైనా నిభంధనలు, పాలసీలు, రూల్స్ మార్పులు ఇలా ఏదైనా అవ్వచ్చు. కానీ కీలక మార్పులు మాత్రం పక్కాగా ఉంటాయి. ఈ ఏడాది ఆఖరి నెలలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. కొన్ని అంశాలకు సంబంధించిన నిర్ణయాలను కొత్త నెల ప్రారంభం రోజునే అమలులోకే వస్తాయి. అయితే వచ్చే నెల కోసం పలు ఆర్థిక అంశాలపై కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. దేశీయ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. అదే ‘ట్రేసబిలిటీ రూల్’ దీని ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ వంటి వాటిని అరికట్టేందుకు కమర్షియల్ మెసేజ్‌లను గుర్తించేందుకు కొత్త ఓటీపీ ట్రేసబిలిటీ రూల్‌లు తీసుకొస్తోంది. ఇకపై ఏపీకే ఫైల్స్, మోసపూరిత మెసేజ్‌లు రాకుండా టెలికాం సంస్థలు వాటిని నిరోధిస్తాయి. అయితే, ఈ కొత్త రూల్స్ ద్వారా బ్యాంకింగ్ వంటి ముఖ్యమైన లావాదేవీల ఓటీపీలు ఆలస్యమవుతాయనే ఆందోళన పెరిగింది. కానీ, ట్రాయ్ నిభందనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటామని, మీ సేవలు ఆలస్యం కాకుండా చూస్తామని స్పష్టం చేసింది. దీనితో ఫేక్ ఓటీపీలు రాకుండా ప్రజలు మోసపోకుండా ఉండడానికే ఈ కొత్త రూల్ తీసుకొచ్చారు. ఆధార్ అప్‌డేట్ చాయాలంటే రూ. 50 చెల్లించాలి. అది కేవలం గడువు తేదీ దాటితే, ఇటీవల యుఐడీఐ ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకోమని చెప్పింది. అందుకోసం డిసెంబర్ 14వ తేదీ వరకూ గడువుని ప్రకటించింది. గడువు తేదీ లోపు ఆధార్ కార్డులో పేరు, అడ్రస్, చిరునామా వంటి వివరాలను ఫ్రీగా చేసుకోవచ్చు. కానీ తేదీ దాటితే ఈ ఉచిత అప్‌డేట్ ఆప్షన్ పోతుంది. ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 ఆపైన చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి తొందరగా అప్‌డేట్ చేసుకోమని యుఐడీఐ చేప్తోంది. ప్రతి ఏటా ఒక వ్యక్తి లేదా సంస్థ ఆదాయాన్ని, వ్యయాలను, పన్నులను మూడవ వర్గీకరణలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి. ఈ ప్రక్రియ ద్వారా, ప్రతి వ్యతిరేక ఆదాయాన్ని ప్రకటించడం, పెట్టుబడులు మరియు ఖర్చులను గణించడం, తద్వారా వారి ఆదాయ పన్నును సరిగ్గా చెల్లించడం జరుగుతుంది. ఇది ఒక పన్ను చెల్లింపుదారుని ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఐటీ రిటర్న్‌ను సరిగ్గా సమయానికి ఫైల్ చేయడం అత్యంత ముఖ్యం, ఎందుకంటే ఆలస్యం అయినా, లేదా తప్పుగా ఫైల్ చేసినా, దానికి జరిమానాలు, పన్ను తిరిగి పొందడంలో ఇబ్బందులు లేదా ఇతర పరిమితులు వచ్చే అవకాశం ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీఆర్ దాఖలు చేసేందుకు డిసెంబర్ 31 వరకు ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ గడువు ఇచ్చింది. దీనినే బిలేటెడ్ ఐటీ రిటర్న్ అంటారు. పెనాల్టీతో ఫైల్ చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత అయితే ఫైల్ చేయడానికి లేదు. ఫైల్ చేయనివారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది.

## టీటీడీ కీలక నిర్ణయం : స్థానికులకు ఆ రోజు దర్శనం



**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి స్థానికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. టీటీడీ బోర్డు ఈనెల 18న తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై ప్రతినెల మొదటి మంగళవారం డిసెంబర్ 3న స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఇందుల్లో భాగంగా డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో , తిరుమలలోని బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి , రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని అధికారులు వెల్లడిరచారు.

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు 10 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,147 మంది భక్తులు దర్శించుకోగా 23,096 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.77 కోట్లు వచ్చిందన్నారు.

# ఆదిలక్ష్మి అలంకారంలో అమ్మవారు



**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** తిరుచానూరు కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజు ఉదయం పద్మావతి అమ్మవారి ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలు అలిమేలుమంగకు అత్యంత ప్రీతిపాత్రమైనవని వేద పండితులు తెలిపారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం చేకూరుతుందని విశ్వాసమని పేర్కొన్నారు. మధ్యాహ్నంశ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుందని వెల్లడిరచారు. రాత్రి పద్మావతి అమ్మవారు సింహ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారని వివరించారు. వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## బస్సులో యాసిడ్‌తో దాడి : ముగ్గురు ప్రయాణికులకు గాయాలు

**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్):** ఏపీలో మహిళలపై దాడులు కలవరానికి గురి చేస్తున్నాయి. విశాఖపట్నంలో ఓ అగంతకుడు బస్సుపై యాసిడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులకు గాయాలు కాగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. విశాఖ కంచెరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సుపై గుర్తు తెలియని వ్యక్తి బస్ ఎక్కి తన వెంట తెచ్చుకున్న యాసిడ్‌తో మహిళలపై దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులపై పడిరదని విశాఖ పోలీస్ కమిషనర్ తెలిపారు. గాయపడ్డ మహిళలను ఊర్వశి జంక్షన్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి


**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్):** ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద రహదారిపై కారు అదుపు తప్పి అవతలి రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తాపడగా అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వడ్డే అభినవ్, మణిమాల, ద్రవిడ కౌశిక్, వాహన డ్రైవర్ జయేశ్‌లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడిరచారు.

## ఇద్దరు గగనయాన యాత్రికులకు ప్రాథమిక శిక్షణ

**బెంగుళూరు, నవంబర్ 30 (నినాదం న్యూస్):** అమెరికా అంతరిక్ష శిక్షణా కేంద్రం నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆధ్వరంలో.. ఇద్దరు భారతీయ వ్యోమగాములు అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. అయితే ఆ ఇద్దరికి చెందిన ప్రాథమిక శిక్షణ పూర్తి అయినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రైమ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, బ్యాకప్ గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ .. అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. ఏక్సియమ్ మిషన్ 4 కోసం ఈ ఏడాది ఆగస్టు నుంచి వాళ్లు శిక్షణలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో పేర్కొన్నది. ఆ శిక్షణ సమయంలో.. మిషన్ సంబంధిత గ్రౌండ్ ఫెసిలిటీ టూర్స్, మిషన్ లాంచ్ ఫేస్, స్పేస్‌ఎక్స్ సూట్ ఫిక్స్ చెక్స్, ఫుడ్ ఆప్షన్స్ గురించి శిక్షణ తీసుకున్నారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ గురించి కూడా భారతీయ వ్యోమగాములు శిక్షణ పొందారు. అంతరిక్షంలో ఏర్పడే అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై తొలి దశ శిక్షణలో తెలిపారు.

# కొండపై రాజకీయాలకు చెక్

- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు
- రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని టీటీడీ నిర్ణయం



**అమరావతి, నవంబర్30 (నినాదం న్యూస్) :** తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది. గత కొంతకాలంగా కొందరు రాజకీయ నాయకులు శ్రీవారి దర్శనం తరువాత ఆలయం ముందు మీడియాతో మాట్లాడటం పరిపాటిగా మారింది. అప్పుడు రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేస్తున్నారు. దీంతో తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది. ఈ నేపథ్యంలో తిరులమలో రాజకీయ ప్రసంగాలను నిషేధించాలని టీటీడీ బోర్డు ఇటీవల తీర్మానించింది. ఆ నిర్ణయాన్ని తాజాగా అమలులోకి తీసుకువచ్చింది. ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ పేర్కొంది.రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి టీటీడీ సంచలన నిర్ణయాలను తీసుకుంటుంది. ఈ క్రమంలోనే నకిలీ గుర్తింపు కార్డులతో తిరుమల శ్రీవారి సేవా టికెట్లు, వసతి గదులను పొందేందుకు అక్రమార్కులు చేస్తున్న యత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు కొద్దిరోజుల కిందటే టీటీడీ కార్యచరణ మొదలు పెట్టింది. ఇందుకోసం ఆధార్‌ను టీటీడీలోని పలు సేవలకు అనుసంధానం చేయనుంది. అలాగే సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పిస్తామని టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయించారు. దీనికోసం ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని, కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు నిర్ణయించారు. అదేవిధంగా టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయమై ప్రభుత్వానికి నివేదించి ప్రభ్వుత శాఖలకు బదిలీ చేసేలా నిర్ణయం తీసుకుంటామని సమావేశంలో తెలిపారు. తిరుమలలో డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో తొలగించాలని, తిరుపతిలోని శ్రీనివాస సేతును గరుడ వారధిగా పేరు మార్చడానికి నిర్ణయించామన్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదిలీ చేస్తామని తెలిపారు. శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని తిరిగి తీసుకుంటామని వెల్లడిరచారు. అదేవిధంగా పర్యాటక శాఖ ద్వారా ఇచ్చే దర్శన టికెట్లు రద్దు చేస్తున్నామని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతి రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెలా మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు చేస్తున్నట్లు టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

## మానవత్వం చాటుకున్న ఆదివాసి బిడ్డ

**- దాతల సహకారంతో బాధితులకు కృత్రిమ కాలు ఏర్పాటు చేసిన తోలేం శ్రీను**



**పినపాక, నవంబర్ 30, (నినాదం న్యూస్)**

పినపాక మండలానికి చెందిన ఆదివాసి బిడ్డ తోలేం శ్రీను పలువురు బాధితులకు అండగా నిలుస్తున్నారు. దాతల సహాయంతో బాధితులకు అండగా నిలుస్తూ వారి పాలిట దేవుడుగా మారాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం నాగారం గ్రామానికి చెందిన ఈసం మహేందర్‌కు గత సంవత్సరం క్రితం ఎద్దుల బండి నుండి క్రిందపడి కాలు విరిగి ఇన్ఫెక్షన్ అయి కాలు తొలగించడమైనది. ఈ విషయం తెలుసుకున్న శ్రీను బాధితున్ని విజయవాడలోనే ఇవాల్యేషన్ కృత్రిమ కాళ్ల చేతులు సెంటర్ కు తీసుకొని వెళ్లి కాలు మెజర్మెంట్ ఇవ్వగా నవంబర్ 30 న కృత్యమకాలు అమర్చడం జరిగినది. విజయవాడకు చెందిన దాత శ్రీనివాసరావు తో మాట్లాడి కృత్రిమ కాలు ఇప్పించడం జరిగినదని శ్రీను తెలియజేశారు. గతంలో శ్రీను అనేకమందికి దాతల సహకారంతో కృత్రిమ కాలు, చేతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మహేందర్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కారేపల్లిలో పత్తి వ్యాపారులకు నోటీసు

**- కాంటాల స్వాధీనం**



**కారేపల్లి, నవంబర్ 30 నినాదం న్యూస్**

కారేపల్లి మండలంలో లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు ఇల్లందు మార్కెట్ కమిటీ అధికారులు శనివారం నోటీలు జారీ చేయటంతో పాటు వారి వద్ద ఉన్న కాంటాలను స్వాధీనం చేసుకున్నారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బీ.రాంబాబు పత్తి వ్యాపారస్తులతో సమావేశమై వ్యాపారులు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్‌కు దరఖాస్తులు చేసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు. అయినా లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తుండగా మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు చేశారు. కారేపల్లి మండలంలో 10 మంది వ్యాపారులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈదాడులలో మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, లక్షయ్య, మధు, హరికృష్ణ, మోహన్‌రావు, రంజిత్, చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకులు కరకపల్లి సతీమణి మృతి

**- నివాళ్లు అర్పించిన నాయకులు**

**కారేపల్లి నవంబర్ 30 నినాదం న్యూస్**

సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు ప్రజానాట్యమండలి మండల బాధ్యులు కారేపల్లికి చెందిన కరకపల్లి రాయమల్లు సతీమణి మంగ(బిస్మిల్లా) (60)శనివారం మృతి చెందింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంగ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆమె మృత దేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు జంటగా కలిసే వచ్చేవారన్నారు. భర్తకు చేదోడువాదోడుగా ఉండేవారన్నారు. భర్త ప్రజానాట్యమండలి కార్యక్రమాలను నిర్వహిస్తుంటే వెన్నుదన్నుగా నిలిచేవారని కొనియాడారు. మంగ మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. కరకపల్లి రాయమల్లుకు, కుమార్తె రాధ కు నాయకులు సానుభూతి తెలిపారు. నివాళ్లుఆర్పించిన వారిలో మండల నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, బాదావత్ శ్రీనివాస్, అన్నారపు కృష్ణ, పాసిని నాగేశ్వరరావు, ముక్కా సీతారాములు, ఇల్లంగి పిచ్చయ్య, షేక్ బందేలి, తొగర రమేష్, చెవుల లక్ష్మీనారాయణ, న్యాయవాధి సుడిగాలి వెంకటనరసయ్య, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, బానోత్ భారతి తదితరులు ఉన్నారు.



## బ్యాంకు, పోలీసు అధికారుల
# సమన్వయంతో సైబర్ నేరాల నియంత్రణ

**- చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా పోయే నగదు ఎక్కువైంది**
**- మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి**

**పినపాక (నవంబర్ 30) నినాదం న్యూస్**

బ్యాంకు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. పినపాక మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో మండల వ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు మేనేజర్లతో బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక, సైబర్ నేరాలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, ఈ నేరాలను తగ్గుముఖం పట్టేలా, నగదు పోగొట్టుకున్న భాదితులకు న్యాయం చేసే దిశగా బ్యాంకు అధికారులు, పోలీసులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నిరక్ష్యరాసులు, గిరిజనులు మండలంలో ఎక్కువగా ఉన్నందున వారు రోజువారీ కష్టబడి సంపాదించిన సొత్తు అవగాహన లోపంతో పోగొట్టుకొంటున్నారని తెలిపారు. మోసగాళ్లు కొత్త కొత్త తరహాల్లో మోసాలకు పాల్పడుతూ, ప్రజల నుండి డబ్బులను దోచేస్తున్నారని, వాటిని నియంత్రించేందుకు బ్యాంకు అధికారులు కూడా సకాలంలో స్పందించి, తమ వంతు సహకారాలను పోలీసు అధికారులకు అందించాలని కోరారు. పోలీసు అధికారులు కూడా దర్యాప్తులో భాగంగానే బ్యాంకుల నుండి సమాచారాన్ని కోరుతున్నారన్న విషయాన్ని అధికారులు గ్రహించాల న్నారు. సమాచారాన్ని సకాలంలో ఇవ్వకుంటే మోసానికి పాల్పడిన వ్యక్తి తప్పించుకొనే అవకాశంతోపాటు నిందితుడి బ్యాంకు అకౌంటులో జమ అయిన నగదును ఇతర




ఖాతాల్లోకి మళ్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా నగదు తిరిగి పొందే అవకాశాలు తక్కువని ఆయన చెప్పారు. ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపే అనుమానాస్పద బ్యాంకు అకౌంట్లపై నిఘా పెట్టాలని సూచించారు. ఫేక్ లోన్‌యాప్‌ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్‌లను పంపి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని నమ్మించడం, డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్, బ్లూ డాట్ కొరియర్స్, క్రెడిట్ కార్డు, ఒటిపి మోసాలు వంటి వాటి గురించి బ్యాంకు అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాల బారిన పడి బ్యాంకులకు వస్తే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ-1930, వెబ్‌సైట్ గురించి అవగాహన కల్పించి, ఫిర్యాదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాలను సాధించాం

**మణుగూరు సింగరేణి జిఎం**

**మణుగూరు నవంబర్ 30 (నినాదం న్యూస్) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలనీలో అనుకున్న లక్ష్యం కంటే బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాలను సాధించడం జరిగిందని మణుగూరు సింగరేణి జిఎం దుర్గం రమేష్ పేర్కొన్నారు. శనివారం జిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల మాసంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు 11 లక్షల 585 టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను, 11 లక్షల 90 వేల 920 టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఒక్క నవంబర్ నెలలోనే సాధించిన బొగ్గు ఉత్పత్తి 13 శాతం సాధించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఏప్రిల్ నెలలో ఒకటి నుంచి నవంబర్ 30 వరకు ప్రోగ్రెస్ యుగా బొగ్గు ఉత్పత్తి 81 లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల టన్నుల లక్ష్యానికి గాను, 73 లక్షల 35 వేల 278 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఉత్పత్తి లక్ష్యాలను




గణాంకాల ప్రకారం 90 శాతం ఉత్పత్తిని అధిగమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ నెలలో మణుగూరు ఏరియాలో 10 లక్షల 12 వేల 675 టన్నుల బొగ్గు రవాణాను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నవంబర్ నెలలో ఓవర్ బడ్జెట్ డిపార్ట్మెంట్ 15 లక్షల 50 వేల క్యూబిక్ మీటర్లు లక్ష్యానికి గాను 91%తో 14 లక్షల 5000 క్యూబిక్ మీటర్లు ఓబి వెలికి తీయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఏప్రిల్ ఫస్ట్ నుంచి నవంబర్ 30 వరకు ప్రోగ్రెస్‌గా 109 లక్షల 50 వేల క్యూబిక్ మీటర్లు లక్ష్యానికి గాను, 85 లక్షల 5000 క్యూబిక్ మీటర్లు అనగా 78% ఓబి వెలుకలకి తీయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జిఎం శ్యాంసుందర్ ఏజీఎం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతి గౌడ్, డిజిఎం పర్సనల్ రమేష్, వెంకట్రావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

**ఖమ్మం, నవంబర్ 30 (నినాదం న్యూస్) :**



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు డిసెంబర్ 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1న ఉదయం 7-30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10-30 గంటలకు ఖమ్మం చేరుకొని చెరుకూరి గార్డెన్స్, మధ్యాహ్నం 12.00 గంటలకు కల్లూరు, రాత్రి 9.00 గంటలకు ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ప్రైవేట్ కార్యక్ర మాలలో పాల్గొంటారు. - డిసెంబర్ 2న ఉదయం 9-30 గంటలకు రఘునాధపాలెం మండలం శివాయిగూడెం, 10.00 గంటలకు ఉదయ్ నగర్, 10-30 గంటలకు మంచు కొండ గ్రామాలలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. డిసెంబర్ -3న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డివిజన్-8, వైయస్సార్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, డివిజన్-44, శ్రీరామ్ నగర్‌లో రైతు బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## మహబూబ్ నగర్‌కు తరలి వెళ్లిన రఘునాధపాలెం మండల రైతులు



**ఖమ్మం,నవంబర్ 30(నినాదం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ చేపడుతున్న వ్యవసాయ క్షేత్ర పండుగకు జిల్లా నలమూల నుండి రైతుల తరలి వెళ్లారు. దీనిలో భాగంగా శనివారం ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్‌లో జరుగుతున్నటువంటి రైతు పండగ కార్యక్రమానికి మండలం లోని పలు గ్రామాలు తరఫునుంచి 50 మంది రైతులు ప్రత్యేక బస్సులు రైతు పండుగ కార్యక్ర మానికి హాజరవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నిర్వహించినటువంటి ప్రదర్శించినటువంటి వివిధ రకాలైనటువంటి స్టాల్స్‌ను రైతులందరూ సందర్శించి నూతన సాగు విధానాలు నూతన పంటలు పట్ల అవగాహన పెంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పిఎసిఎస్ రఘునాధపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రఘురాం, పాపడపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి శివ కృష్ణ మండల రైతులు వెళ్లారు.

## పేద విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

**- కోర్టు ఆర్డర్ వేస్తే తప్ప స్పందించరా..**
**- డి.ఎస్.పి. మండల కన్వీనర్ బొంకూరి రాజు**

**ఎల్కతుర్తి/ భీమదేవరపల్లి నవంబర్ 30 (నినాదం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా ప్రభుత్వ పాఠశాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఘటనలు ప్రభుత్వం పేద వర్గాల విద్యార్థుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని ధర్మ సమాజ్ పార్టీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వలన ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ప్రభుత్వ అధినేతల పిల్లలు ఈ గురుకుల ఆశ్రమ పాఠశాలలో చదువుకొని ఉంటే ఈ ఘటనలు జరిగే వాని ప్రభుత్వంపై మండిపడ్డారు. పేద విద్యార్థుల బాధలు ప్రభుత్వం చెవిన పట్టడం లేదని నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొదటి సంఘటన జరిగినప్పుడే స్పందించి ఇలాంటివి మళ్లీ జరగకుండా జాగ్రత్త పడేది. కానీ అలా జరగడం లేదు. వివిధ కారణాలతో అస్వస్థకు గురైన పిల్లలకు ప్రైవేటు వైద్యశాలలో వైద్యం అంది ఉంటే కొంత ప్రాణం నష్టం జరిగేది కాదని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు,కార్పొరేట్ విద్యా వైద్యం, పేదల పాలిట శాపంగా మారి చివరికి వారి ప్రాణాలు తీసుకునే స్థాయికి ఎదిగిందని ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యా వైద్యాన్ని కట్టడం చేయలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వ గురుకుల ఆశ్రమ, ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటనలపై కోర్టు స్పందించి ఆర్డర్లు వేస్తే తప్ప ప్రభుత్వం స్పందించే పరిస్థితిలో లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒకే రకమైన విద్యా విధానం తీసుకువస్తామని చెప్పిన అమలుకు నోచుకోలేదు, ప్రజా ప్రభుత్వం పేరుతో



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైన ఆ దిశగా ఆలోచించి రాష్ట్ర మొత్తం ఒకే రకమైన పాఠశాల వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్య సదుపాయాలు లేక జరుగుతున్న ఘటనలను మనం గమనిస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని కూడా నియంత్రించి వైద్యం మొత్తం ప్రభుత్వ నిర్వాహంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే రానున్న రోజుల్లో ధర్మసమాజ్ పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం తీసుకుంటామని అన్నారు.

## ఫార్మా రద్దు ఓకే అరెస్టు చేసిన అందరినీ విడదల చేయండి

**- మడిగె శ్రీనివాస్ బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్**

**కొడంగల్ నవంబర్ 30(నినాదం న్యూస్) :**



లగచర్లలో ఫార్మా ఏర్పాటును రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్ అన్నారు. ఫార్మా ఏర్పాటుకు భూములు ఇవ్వబోమనీ ప్రాణాలకు తెగించి పోరాడిన లగచర్ల, హకీంపేట, రోటిబండా తాండ, పులిచర్ల తాండ రైతుబిడ్డలందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈపోరాటంలో రైతుల పక్షాన నిలబడి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, పాదయాత్రలు నిర్వహించి, ఫార్మా ను వ్యతిరేకించిన అందరికీ ప్రత్యేక అభినందనలు అన్నారు.లగచర్ల ప్రజల ఆవేదనను ఢిల్లీకి తీసుకెళ్లి, సస్యశ్యామలమైన మా ప్రాంతంలో ఫార్మా ఏర్పాటుతో కాలుష్యం చేయకండనీ, ఘంటాపథంగా చాటిచెప్పిన మహిళా మణులందరి తెగువ వర్ణనాతీతం అన్నారు. ఫార్మా రద్దుకు పోరుచేసిన రైతు బిడ్డలను, మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టిన అందరినీ వారిపై నమోదు చేసిన కేసులు కొట్టివేసి వెంటనే విడుదల చేయాలని కోరారు.

## వైభోవంగా అయ్యప్ప భజన సంకీర్తన

**ఆళ్లపల్లి నవంబర్ 30 నినాదం న్యూస్**

మండల పరిధిలోని మర్కోడు పరిధిలో గల అంబేద్కర్ కాలనీ లో శుక్రవారం ఘనంగా అయ్యప్ప స్వామి భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ముందస్తుగా కంచర్ల ప్రసాద్- అంజమ్మ దంపతుల కుమారుడు కంచర్ల సాయికిరణ్ కన్నెస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తజనం, అయ్యప్ప దీక్ష దారులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ మేరకు అయ్యప్ప దీక్ష దారులు శ్రీ హరిహరసత అయ్యప్ప స్వామి పూజ కార్యక్ర మాలు గురు స్వాములు రణం మల్లికార్జున్, తాళ్లపల్లి రమేష్, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి అయ్యప్ప భజన సంకీర్తనలతో గ్రామస్తులు తరించారు. ఈ కార్యక్రమం లో స్వాములు మన్యం సుబ్బారావు, తాళ్లపల్లి కృష్ణాహరి, కోనేటి వీరభద్ర చారి, యాసారపు శ్రీను, దయాకర్, ఈశ్వరోజు సద్గుణచారి, కొమరం సుధాకర్, పాయం కోటేష్, బుడిగం యాకన్న, ఆరెళ్ళ వేణు, అంబోజు



నవీన్, భరత్, కిరణ్, రామ్ చరణ్, కీసరి లాల్, చిరంజీవి, శివ, సాయి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఏఈవోకు సన్మానం

**కారేపల్లి నవంబర్ 30 నినాదం న్యూస్:**

ఉద్యోగ విరమణ చేస్తున్న మండల విస్తరణాధికారి పీ.ప్రకాశంను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. శనివారం రొట్టమాకురేవు రైతు వేధికలో నిర్వహించిన రైతు పండుగ సందర్భంగా ఏఈవోను శాలవలతో సన్మానించారు. ఈసందర్భంగా ఏవో బీ.అశోక్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్‌లు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 13 ఏండ్లు సర్వీసు చేసి రైతుల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. ఏఈవో సన్మానించిన వారిలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, దేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, రైతులు దారావత్ భద్రునాయక్, బానోత్ రంజీత్, బానోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : ఏఐపీకేఎంఎస్

**కారేపల్లి నవంబర్ 30 నినాదం న్యూస్**

కాంగ్రెసు ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనేఅమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ హామీలు, వ్యవసాయకార్మికుల సమస్యలపై తహసీల్ధార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్బంగా పీకేఎంఎస్ నేత హనుమంతరావు మాట్లాడుతూ ఆరుగ్యారంటీలు అరకొర అమలు చేసి ఎన్నికల హామీ అమలు చేసినట్లు



ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలు కావటం లేదన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. వ్యవసాయకార్మికుల సమస్యలపై ఈనెల 2న ఖమ్మంలో జరుగు ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐపీకేఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు గుగులోతు తేజ నాయక్, మండలం నాయకులు వేములపల్లి వీరన్న, రావుల నాగేశ్వరరావు, వడ్డే వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు నాయక్, కోయల శ్రీనివాసరావు, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



**చింతపల్లి, నవంబర్ 30 ( నినాదం న్యూస్):**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి,నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి లు అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లి కి శనివారం నిర్వహించిన మకర తోరణాల ప్రతీష్ట కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మకర తోరణాల దాతలు దెంది శోభ వెంకట్ రెడ్డి ,దెంది వినోదమ్మ జంగారెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమలో గొల్లపల్లి శివ స్వాములు,నక్కనమోని పరమేష్,కేతావత్ జగన్ నాయక్,శ్రీను నాయక్ పరమేష్ నాయక్,అనంతుల మల్లేష్,అనంతుల కాటమయ్య,శ్రీకాంత్ ,శివ,వెంకట్ రెడ్డి,బుచ్చి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉజ్జిని శ్రీధర్ రావుకు సన్మానం



**చింతపల్లి, నవంబర్ 30 ( నినాదం న్యూస్) :**
మార్గంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని శ్రీధర్ రావు దంపతులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్జిని నరేందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని రఘురాం రావు, కాంగ్రెస్ నాయకులు ఆదిరాల కృష్ణయ్య, కంబాలపల్లి సైదులు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పాఠశాల అభివృద్ధికి గొబ్బూరు శ్రీదేవి సేవలు అభినందనీయం



**చింతపల్లి, నవంబర్ 30 (నినాదం న్యూస్) :**
మండలంలోని తక్కల్లపల్లి గ్రామ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన కెసి టి సి ఏ. సంస్థ అమెరికా చైర్మన్ గొబ్బూరు శ్రీదేవి సేవలు అభినందనీయమని ఆ గ్రామ మాజీ సర్పంచ్ బుద్ధం సత్తమ్మ మారయ్య గౌడ్ అన్నారు.గ్రామంలోని పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో అమెరికా నుంచి వచ్చిన శ్రీదేవి ని ఆమె శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు మూడు లక్షల రూపాయలను విరాళంగా అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీదేవిని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొబ్బూరు రంజన్ రావు, ప్రధానోపాధ్యాయులు జంగయ్య , పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య , గ్రామ పెద్దలు రామస్వామి గౌడ్, సుగుణ సాగర్, రవీందర్ గౌడ్, యేసు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్కూల్ విధానం దేశానికే ఆదర్శం

- పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చదివించాలి
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ప్లే స్కూల్ విధానం దేశానికే ఆదర్శమని, మారుమూల ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని భద్రాచలం నియోజకవర్గ శాననసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి రోడ్లు, గ్రామపంచాయితీ భవనం, అంగన్వాడి కేంద్ర భవనాలు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మండలాల్లో పది నెలల్లో రూ.15 కోట్లతో నాగారం ప్రాయపట్ల, మరో ఏడు కోట్లతో ఇంచర్లపల్లి ముత్తారం రోడ్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. రానున్న కాలంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దృష్టి తీసుకెళ్ళి మరిన్ని రోడ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాలైన మండలాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రోజుల్లో ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్నవారు అక్షరాభ్యాసం చేయించుకోవాలంటే బాసర కు వెళ్తున్నారని, శ్రీమంతాలు కూడా ఖర్చుకు వెనకాడకుండా చేసుకుంటున్నారని, కానీ పేదవారికి ఆ లోటును తీర్చే విధంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ అక్షరాభ్యాసం శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా ఓ వేడుకలా నిర్వహించడం చాలా అభినందనీయం అని ప్రశంసించారు. తల్లితండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చదివించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0-3 సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే 03-06 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు పౌష్టికాహారం ఆటపాటలతో కూడిన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్నీ విధాల మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతున్నాయని, అందులో భాగంగానే ఈ నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు వాజేడు వెంకటాపురం మండలాల్లోని నూతనంగా వివాహమైన ఆడబిడ్డలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సీమంతం, అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఆర్డీఓ వెంకటేష్, పంచాయితి రాజ్ ఈఈ అజయ్ కుమార్, జిల్లా సంక్షేమాధికారిణి శిరీష, ప్రత్యేక అధికారులు సర్దార్ సింగ్ , తహశీల్దార్లు వీరభద్రమ్, సీడీపీఓ ధనలక్ష్మి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షపు నీటితో ప్రతి చెరువు నిండేలా చూడాలి

- ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించాలి
- గొలుసుకట్టు చెరువుల లింకు నాలాలను పునరుద్ధరించాలి
- ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్



**చౌటుప్పల్, నవంబరు30(నినాదం న్యూస్):**
మునుగోడు నియోజకవర్గంలో చిన్ననీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం హైదరాబాదులోని తన నివాసంలో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసకట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్‌ఛానల్‌లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెరువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. దానికోసం డిసెంబర్ నెలలో చెరువులను పటిష్టం చేయడానికి సైట్ సర్వే పూర్తి చేసి అంచనాలు రూపొందించే పని పూర్తి చేయాలన్నారు. జనవరి మాసం నుండి జుల్కై మాసం వరకు ఆరు నెలల్లో ఎంపిక చేసిన చెరువులను పటిష్టం చేయాలన్నారు. వర్షాకాలం రావడానికి ముందే చెరువులను పటిష్టపరిచేలా ప్రణాళికలు ఉండాలని కోరారు. భూగర్భ జలాలను పెంచడానికి చెరువులతోపాటు వాగులపై ఎన్ని చోట్ల మత్తడి(మట్టితో నిర్మించే మినీ చెక్ డ్యాం) నిర్మాణాలు చేపట్టాలి, వాగులపై ఎన్ని చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలి, వెల్మకన్నె , శేషలేటి వాగు ఫీడర్ ఛానల్ పనుల పునరుద్ధరణ, గొలుసుకట్టు చెరువులతో పాటు మిగతా చెరువులలో నీటిని నింపడానికి కావలసిన వనరులను, చేపట్టాల్సిన పనులపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. మండలాల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తానని ఆ కమిటీల ద్వారా నీటిపారుదల అధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాకాలం వచ్చే సమయానికి ఎంపిక చేసిన చెరువులను నిర్దేశిత సమయంలో పూర్తిచేసేలా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. విడతల వారీగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 669 చెరువులను పటిష్ట పరచాలన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

**మంగపేట, నవంబర్ 30 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లా మంగపేట మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా శనివారం వెలసిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. మంగపేట తహసీల్ కార్యాలయం, మంగపేట మండల పరిషత్ కార్యాలయం ప్రహరీ గోడలతో పాటు పలు చోట్ల వెలసిన ఈ పోస్టర్లు మావోయిస్టుల తీరుకు నిరసనగా, మావోయిస్టుల విధానాలను ప్రశ్నిస్తూ కనిపిస్తున్నాయి. ఎక్కువ శాతం మావోయిస్టులు మాత్రమే పోస్టర్లను అంటించి వారి ఉద్దేశాలను తెలుపుతుంటారు. అయితే శనివారం మంగపేట మండలంలో వెలసిన పోస్టర్లు మావోయిస్టులకు వ్యతిరేకంగా ఉండటం గమనార్హం. మావోయిస్టుల విధానాలను ఆదివాసి ఐక్య వేదిక ప్రశ్నిస్తున్నట్లుగా పోస్టర్లలో ఉంది మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలంటే లేక్కలేదా ? ఇన్ ఫార్మర్ నెపంతో ఇంకా ఎన్ని కాలాలు అమాయక ఆదివాసుల బలిదానాలు, ఆదివాసుల ఉనికిని నాశనం చేసి, అడవిని ఆక్రమించి, ఆదివాసులను అడవులలో తిరగొద్దని, ఇన్ ఫార్మర్ నెపంతో గొడ్డళ్ళతో ఖతం చేసుడు ఏందీ ? మీ ఉనికి కోసం మా అమాయక జీవితాలు బలి కావాల్సిందేనా ? మా ఆదివాసీలపై ఇంకెన్నాళ్లు మీ అరాచకాలు ? అని మావోయిస్టులను ప్రశ్నిస్తూ పోస్టర్లలో ఉంది. ఇటీవల పోలీస్ ఇన్ ఫార్మర్లు అంటూ ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఉయికె రమేష్, ఉయికె అర్జున్



లను మావోయిస్టులు గొడ్డళ్ళతో నరికి హత్య గావించబడ్డ ఫోటోలను ఆ పోస్టర్లలో ముద్రించారు. మావోయిస్టులను తరిమికొడదాం, అడవిని రక్షించుకుందాం, ఆదివాసీ ప్రజలారా ఇప్పటికైనా మేల్కొందాం అంటూ ఆ పోస్టర్లలో ముద్రించారు. ఆదివాసి ఐక్య వేదిక అనే పేరుతో ఈ పోస్టర్లను ఎవరు అతికించారు అనే విషయం ఇంకా తెలియరాలేదు. కాగా డిసెంబర్ 2 వ తేది నుండి డిసెంబర్ 8 వ తేది వరకు మావోయిస్టుల పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో మండలంలో ఈ పోస్టర్లు వెలవడం కలకలం లేపడమే కాకుండా చర్చనీయాంశమైంది.

# ఆశాలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**నర్సంపేట, నవంబర్ 30 (నినాదం న్యూస్) :**
ఆశ వర్కర్లకి గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే , పల్స్ పోలియో టిబి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (బిఆర్టీయు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఎంఎచ్ఓ సాంబశివరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు గోనె యువరాజు,ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదన్నారు. సర్వే కు ఉపయోగించే రిజిస్టర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని పేర్కొన్నారు.జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశ వర్కర్లచే వైద్యాధికారులు చేపిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సబ్ సెంటర్ డ్యూటీలు ఆశాల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని, ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. సబ్ సెంటర్ డ్యూటీ లు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశా వర్కర్లకు జీతాలు చేయడం



లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావృతమైతే డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనిత, సంధ్య, మల్లీశ్వరి, శమ, సాలమ్మ, సునీత, మంజుల, రేఖా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- కెఆర్ఆర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




**కోదాడ, నవంబర్ 30 (నినాదం న్యూస్):**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోదాడ పట్టణ ఎస్ఐ సైదులు పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాలలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా,డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేధం,పైన శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలకు భద్రత రక్షణ, రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు పోలీస్ కళా బృందాల చేత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆన్లైన్లో నగదు లావాదేవీలు జరిపేవారు నెలకొకసారి తమ పాస్వర్డ్ మార్చుకోవడం సురక్షితమని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా సమాచారం అడిగిన చెప్పవద్దని సూచించారు.నేరం జరిగిన వెంటనే బాధ్యతలు ఫిర్యాదు చేయకపోవడం వల్లే, నేరగాళ్లు చేలగేగిపోతున్నారని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేయడంతో మీ డబ్బు మీకు దక్కే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతే తెలంగాణ పోలీసుల లక్ష్యమని దానిలో భాగంగా షీ టీములు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు, కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ గోవిందు, పోలీస్ కళాబృందం, తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 15న సిపిఎం

# బహిరంగ సభను జయప్రదం చేయండి



**చౌటుప్పల్ నవంబర్ 30(నినాదం న్యూస్ ):**
డిసెంబర్ 15న యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డిసెంబర్ 15న జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. శనివారం చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ అనేక ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15,16,17 తేదీలలో ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నాయని ఈ సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల పట్టణ కేంద్రంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా మహాసభల బహిరంగ సభ ప్రచారం మహాసభలను జయప్రదం చేయాలని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీనిని ప్రజలు మేధావులు ప్రజాతంత్ర వాదులు ఆదరిస్తున్నారని వారు అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై నిరంతరం సిపిఎం చేసిన కార్యక్రమాలు ప్రజలు గుర్తు చేసుకుని సిపిఎం పార్టీకి విరాళాలు అందిస్తున్నారని వారు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్థానికంగా అనేక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహించి సమస్యల పరిష్కారం సాధించిన ఘనత పార్టీకి ఉందని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకం అవుతూ వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో సిపిఎం ముందుందని వారు అన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సిపిఎం మూడవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15న జరుగు గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, దోడ యాదిరెడ్డి, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, గడ్డం వెంకటేష్, ముత్యాలు పాల్గొన్నారు.

## ఇండికా క్విజ్‌లో కోదాడ విద్యార్థుల ప్రతిభ



**కోదాడ, నవంబర్ 30(నినాదం న్యూస్):**
హైదరాబాద్ లోని బి.యం బిర్లా సైన్స్ మ్యూజియంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నెక్సస్ కన్సల్టేషన్ సంస్థ వారు " ఇండిక క్విజ్ 2024" పేరుతో శనివారం పోటీలు నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా (82 ) పాఠశాలలకు చెందిన 320 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ప్రాథమిక రాత పరీక్ష ద్వారా అత్యుత్తమ ఆరు జట్లను తుది పోటీలకు ఎంపిక చేసారు. తేజ విద్యాలయకు చెందిన 8వ తరగతి విద్యార్థులు షేక్ అప్నాన్ మరియు ఎల్సా ఇజ్రాయేల్ జట్టు (87 ) పాయింట్లతో తృతీయ స్థానం సాధించారు. లిటిల్ ఫ్లవర్(ఆబిడ్స్ ) పాఠశాల విద్యార్థులు (116) పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచారు. జాన్సన్ గ్రామర్ పాఠశాల ( హబ్సిగూడ) విద్యార్థులు (99) పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు క్విజ్ మాస్టర్ అబిద్ అహ్మద్ బహుమతులు అందించారు. తేజ విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు.

## ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలపై జిల్లాలో సారథి కళాకారుల బృందం విస్త్రత ప్రచారం చేపట్టారు. ఇందులో బాగంగా ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఎండి రహీముద్దీన్ కళా బృందం వెంకటాపూర్ మండలం జవహర్ నగర్,మల్లయ్యపల్లి, నర్సాపూర్ గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశు భ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్,బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## మిల్లుల నుంచి వెలువడుతున్న బూడిద

### -చర్యలు తీసుకోవాలని మహిళల నిరసన

**కోదాడ,నవంబర్ 30 (నినాదం న్యూస్):**
మిల్లుల నుంచి వెలువ దుతున్న దుమ్ము ,ధూళి, బూడిద తో ఇబ్బందులు పడుతున్నామని కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేటలో నివాసముం టున్న మహిళలు ఆరో



పించారు. దుమ్ము దులి తో అనారోగ్యానికి గురవుతున్నామని, అదేవిధంగా శ్వాసకోస సంబంధిత వ్యాధులు కూడా ప్రబులుతున్నాయని వారు పేర్కొన్నారు. వెలువడుతున్న బూడిదతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మహిళలుసోమపంగు శోభన్, చీమ రేణుక , సోమపంగు రేణుక, కళ, రమణ, లింగమ్మ, భవాని కోరారు.

## రైతు వేదికలో రైతు పండుగ సంబరాలు

**చౌటుప్పల్,నవంబరు30(నినాదంన్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం మహ బూబ్ నగర్ జిల్లాలో రైతు పండుగ సంబరా లను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా రెండు లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,రైతుభరోసా,రైతు బీమా, వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు,సమగ్ర వ్యవసాయం చేస్తున్న రైతులను వీడియో రూపంలో రైతులకు చూపించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం రైతువేదికలో దృశ్య శ్రావణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా రైతులు వీక్షించారు.

## రైతు సదస్సుకు తరలిన దుద్యాల రైతులు



**కొడంగల్ నవంబర్ 30 (నినాదం న్యూస్)**
మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో నిర్వహించే రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొనేందుకు దుద్యాల మండల కేంద్రం నుంచి రైతులు శనివారం తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం అమిస్తాపూర్‌లో రాష్ట్ర స్థాయి రైతు సదస్సులు నిర్వహిస్తుందనీ, ఈసదస్సులో వ్యవసాయ శాఖ కు సంబంధించి 150 రకాల ప్రదర్శనలు ఉంటాయని, వ్యవసాయానికి ఉపయోగపడే అధునాతన పరికరాలు, ఆవిష్కరణలు ప్రదర్శనకు ఉంచుతారనీ,వాటివల్ల రైతులు మరింత ప్రేరణ పొందుతారనీ వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ప్రత్యేక బస్సులలో తీసుకెళ్ళడం జరుగుతుందనీ ఏఈఓలు అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ లు భావన,జ్యోతి, మాణికేశ్వరీ,దుద్యాల మాజీ సర్పంచ్ ఖాజా, హస్నాబాద్ మాజీ సర్పంచ్ పకిరప్ప,ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ వేణుగోపాల్, మాజీ ఛైర్మన్ సత్యం, కాంగ్రెస్ నాయకులు మెరుగు వెంకటయ్య,కృష్ణ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు శ్రీ బాలాజీ ఆలయం ముస్తాబు



**అల్వాల్, నవంబర్30 (నినాదం న్యూస్)**
సుమారు 275 సంవత్సరాల చరిత్ర గల అతి పురాతన శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం టెంపుల్ అల్వాల్లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 6 నుండి 15 డిసెంబర్ వరకు జరుగుటకు ఏర్పాట్లు చేస్తున్నామని పలు శాఖల నుండి పోలీస్ శాఖ, ట్రాఫిక్ విభాగం శాఖ ,విద్యుత్ శాఖ లతో సమన్వయము ఏర్పాటు చేసుకొని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం వారు అని ఏర్పాట్లు చేస్తుందని వంశపార్యంప్రయ ఛైర్మన్ రాజా గోపాల్ సైచర్ కార్యనిర్వాహణాధికారి ఎం. వీరేశం తెలిపారు. తదనంతరం శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వానం పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు సామాజిక కార్యకర్తలు సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, రామ్ సింగ్, శివరామకృష్ణ చంద్రమోహన్, రామ్ సింగ్,,రామచందర్ రావు ,రాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో మేయర్ సమీక్ష



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సాబేర్ అలి, ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,చిట్ల దివాకర్,ఎస్.ఈ సత్యనారాయణ,మేనేజర్ పవన్ కుమార్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మేయర్, కమిషనర్‌ను కలిసిన సొసైటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, కమిషనర్ సాబేర్ అలిని బాచుపల్లి హిల్ కౌంటీ విల్లా ఓనర్స్ మ్యూచువళి ఎయిడెడ్ కో ఆపరేటెడ్ సొసైటీ సభ్యులు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్, అక్రమ వ్యర్థాల నిలువ చర్యలను అరికట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి గల తగు చర్యలు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు

**అల్వాల్, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలో కార్తీక మాస ఉత్సవాల్లో చివరి రోజు శనివారం నవగ్రహ పూజలు శనికి తైలాభిషేకం, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. తధానంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అరుదైన మహి మాన్వితమైన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయాన్ని భక్తుల సౌకర్యం కొరకు విశాలంగా చేయాలని నేపథ్యంలో స్థల సేకరణ జరిపి స్వామివారికి దీపాలంకరణ సేవ సహస్ర కళాభిషేక మొదలగు నిత్య సేవలు నిత్య కళ్యాణమండపం నిత్య అన్నప్రసాద విచారణ భవనంలయొక్కనిర్మాణాలను మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ట్రస్ట్ వారు భారీ వ్యయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇట్టి బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు యధాశక్తి భూదాన ప్రక్రియలో పాలుపంచుకోవాలని భక్తులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. యధా విధంగా చిలకలగూడ చౌరస్తా బసవ తారక రామ హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయి

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయి అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ పల్లవి స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఐక్యం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫేర్)లు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంతోపాటు, విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థుల్లో మక్కువ పెరుగుతుందన్నారు. అనుకున్నది సాధించగలమనే ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. రాబోయే కాలం విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి పైనే ఆధారపడి ఉన్నదని ఉపాధ్యాయులు విద్యార్థులను విజ్ఞాన శాస్త్రంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుటకు కావలసిన విజ్ఞానమును అందిస్తూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలలో పాల్గొనే విధంగా ప్రోత్సాహమును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ కెఎం.గౌరీష్, డైరెక్టర్ విద్యాదర్, ప్రిన్సిపల్స్ ధన లక్ష్మి, హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.











## దేశాభివృద్ధిలో జై జవాన్, జై కిసాన్‌లదే ప్రముఖ పాత్ర

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా "జై కిసాన్ – జై జవాన్" వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల ద్వారా జై జవాన్, జై కిసాన్ నినాదంతో నిర్వహించిన రైతు బజార్, ఫుడ్ ఫేస్ట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధిలో రైతు, సైనికులు ఇద్దరూ ముఖ్యమేనని, రైతు – సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. దేశం అభివృద్ధి సాధించాలన్న ఆ దేశ సైనికుడి దేశ సేవ, రైతు శ్రమ ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి మనిషి, సృష్టిలోని ప్రతి జీవి జీవించాలంటే ఆ దేశ రైతు పండించే పంటల పైనే ఆధారపడి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండి దేశానికి వెన్నెముకగా నిలిచే సైనికుడు రైతుల జీవిత చరిత్రలను వారు అందించే సేవలను విద్యార్థులకు అవగాహన కల్పించడం విద్యార్థుల జీవితాల్లో ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సంపత్ గౌడ్, ఛైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర్ రావు, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.





## కర్మన్ ఘాట్‌లో రోడ్డు భద్రతపై అవగాహన




**మహేశ్వరం నవంబర్ 30 (నినాదం న్యూస్)**
ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య పాఠశాల – యందు "స్మార్ట్ లివింగ్" ప్రోగ్రాంలో భాగంగా "సేఫ్ ఇండియా" పేరుతో విద్యార్థులు ర్యాలీగా వెళ్ళి వాహనదారులకు ట్రాఫిక్ సూచనలు,సలహాలు తెలియజేసి, హెల్మెట్ లేని వాహనదారులకు పూలు ఇచ్చి హెల్మెట్ అవసరం గురించి వాహనదారులకు రోడ్డు భద్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ ట్రాఫిక్ యస్.ఐ. వేంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్డు రవాణా భద్రత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి రోడ్డు భద్రత నివారణ ఉజ్వల భవిష్యత్తు విద్యార్థుల అవగాహన ఉండాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ లైసెన్స్ లేని విద్యార్థులు యువకులు కుటుంబ భద్రత ఉండాలంటే ఇన్సూరెన్స్ ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు ఫోన్లో మాట్లాడుకుంటూ వెనుక ముందు చూడకుండా చరవాణిలో మునిగి తేలుతూ రోడ్డు దాటుతూ వేగంగా వచ్చే వాహనాలు యాక్సిడెంట్ అయితాయని విద్యార్థులకు సూచనలు వివరించారు. కారులో వెళ్లేటప్పుడు డాడీ మమ్మీ తప్పనిసరిగా సీటు బెల్టు, అన్నలు అక్కలు ఆఫీస్కి కాలేజీకి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అవగాహన తప్పనిసరికి ప్రతి ఒక్కరికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ర్యాలీలో ఎ.జి.యం సతీష్, ఆర్. ఐ. రవీందర్ రెడ్డి, కో–ఆర్డినేటర్ రఘువంశీ, పిన్సిపాల్ ఫణీమాధవి, వైస్ పిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్ వెంకటరమణ అధ్యాప బృందం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**- కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదల పాలిట గొప్ప వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బి.వెంకటమ్మ,ఎస్.రాధికలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 51వేలు, 40వేల చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, దుగ్యాల సాయిప్రసాద్, రామచంద్ర రెడ్డి, ప్రవీణ్, రంగారావు, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బండి సాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలు ఎంతగానో దోహదపడతాయి

**– ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
నిరుద్యోగులకు జాబ్ మేళాలు ఎంతగానో దోహదపడతాయి అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె.గార్డెన్స్‌లో ఆల్ ఇండియా పయం – ఈ– ఇన్సానియత్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో జాబ్ మేళాలు ఎంతగానో దోహదపడతాయని, ఇలాంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి జాబ్ మేళాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పయం – ఈ – ఇన్సానియత్ ఫోరం సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అర్హులైన యువతి, యువకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు అమీర్ ఖాన్, ఫెరోజ్, మోయిజ్ భాయ్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆజం, అర్షద్, సాజిద్, ఇస్మాయిల్, కార్యక్రమ నిర్వాహకులు మౌలానా అస్లం, మౌలానా హనీఫ్, బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రావు, షౌకత్, ఇర్ఫాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద నీలయుడికి తోమల అలంకరణ



**అల్వాల్ నవంబర్ 30 (నినాదం న్యూస్)**
ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడికి తోమాల అలంకరణ.ఆనంద్ బాగ్ చౌరస్తాలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని శ్రీ లక్ష్మీ వల్లభుడు శ్రీనివాసుడు ప్రతి శనివారం ఏదో ఒక అద్భుత అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా నేటి శనివారం వివిధ రకాల తోమాలల అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఇట్టి అలంకరణలు ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణ చార్యులు అద్భుతంగా చేస్తారని భక్తులు వారిని అలంకార బ్రహ్మగా పిలుచుకుంటున్నారు. కార్తీకమాసంలో చివరి రోజు శనివారం కలిసి రావడంతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోయింది. ఈ మేరకు ఆలయ ఈఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**- ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
సమాజంలో ఉజ్వల భవిష్యత్ విద్యతోనే సాధ్యమని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని కొత్త గూడ కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్థితిగతులను పరిశీలించి విద్యార్థులతో మాటామంతి నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు. సమాజంలో అభివృద్ధి చెందాలంటే రాజకీయ నాయకులు అవసరం లేదు ఉజ్వల భవిష్యత్తు సాంకేతిక మార్పు తీసుకురావడమే లక్ష్యంగా విద్యతోనే సాధ్యమన్నారు. రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే, నాణ్యమైన విద్య వైద్య ఆరోగ్య అందించినప్పుడే విద్యార్థి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యత పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా టాయిలెట్లు ఇతర పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు క్లీన్‌గా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులారా మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేను నీకు అండగా ఉంటా ఎప్పుడైనా నాకు ఫోన్ చేయండి అంటూ తన వ్యక్తిగత ఫోన్ నెంబర్ ని విద్యార్థులకు అందజేశారు. సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనశాల అందులో వంట సామాగ్రి అందజేస్తున్న అన్నం, కూరగాయలు బియ్యాన్ని సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయుల సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కనులు పండుగ శివపార్వతుల కల్యాణం



**కారేపల్లి, నవంబర్ 30 (నినాదం న్యూస్)**
కార్తీకమాసం పురస్కరించుకొని శుక్రవారం రాత్రి కారేపల్లి లోని రైల్వే స్టేషన్ రోడ్‌లో గల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ శివాలయంలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో ఎర్ర నరసింహారావు మాధవి, వీరభద్రం దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ క్రతువును నిర్వహించారు. శివుడికి అత్యంత ప్రతిపాత్రమైన కార్తీక మాసం ఆఖరి శుక్రవారం కావడంతో ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో పంచామృతాలతో శివలింగానికి అభిషేకాలు చేశారు. రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా కళ్యాణ క్రతువులు నిర్వహిస్తున్న అర్చకులు ఒక్కొక్క ఘట్టాన్ని వివరిస్తూ అందులోని తాత్పర్యాన్ని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ భక్తమండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి
- ప్రజల కష్టాలను పాలకులు పట్టించుకోవాలి
- సమాజ సేవకు రాజకీయం అవసరం లేదు
- విద్యా ఉపాధి వైద్యం ప్రజలకు అందిస్తే చాలు
- ప్రభుత్వ హాస్పిటల్లో గుండె వైద్య నిపుణులు లేరు
- నాయకులు అభివృద్ధి విషయంలో పోటీ పడాలి
- మీడియా సమావేశంలో సామాజికవేత్త సబ్బని వెంకట్



**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం న్యూస్) :** ప్రజలకు సేవ చేసే విషయంలో నాయకులు పోటీ పడాలని సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ అన్నారు. శనివారం జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ను ఆయన సందర్శించి హాస్పటల్లో ఉన్న రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట్ మీడియాతో మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న రెండు ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్య సేవలు ఇంకా అందించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో రెండు ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నప్పటికీ మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందడం లేదని ఆయన అన్నారు. రెండు ప్రభుత్వ హాస్పిటల్స్ లో గుండె వైద్య నిపుణులు లేరని కచ్చితంగా గుండె వైద్య నిపుణుల అవసరం ప్రభుత్వ హాస్పిటల్లో ఉందని ఆయన తెలిపారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన నాయకులు అభివృద్ధిని పక్కనపెట్టి అనవసంమైన విషయాల్లో రాజకీయం చేస్తున్నారని పేద ప్రజలకు న్యాయం చేయడంలో స్థానిక నేతలు విఫలమయ్యారని ఆయన అన్నారు. నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ తీసుకురావాల్సిన అవశ్యకత ఉందని దానిపై ఎవరు చర్చించడం లేదని ఆయన అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం విద్య ఉపాధి కల్పిస్తే సరిపోతుందని అలాంటిది అతి ఖరీదైన విద్య వైద్యం నిరుపేదలకు అందడం లేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఫ్యాక్టరీలు వస్తే ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన దొరుకుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంచే విషయంలో నేతలు పోటీ పడుతున్నారని ఆ పోటీ ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవ కోసం పడాలని పేద ప్రజల సంక్షేమం కోసం పడాలని ఆయన సూచించారు. నాయకులు పనిచేస్తే ప్రజలు నాలాంటి సమాజ సేవకుల వద్దకు ఎందుకు వస్తారని ఆయన అన్నారు. ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుందో తెలుసుకొని వారు అక్కడికి వస్తున్నారని ఇక్కడి నేతలు సక్రమంగా పనిచేస్తే నాలాంటి వారి దగ్గరకు రారు అని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి వ్యక్తిగత రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు.



**రాజకీయాల్లోకి వస్తారా.**

మీడియా సమావేశంలో సబ్బని వెంకట్ ను రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన ఉందా అని విలేకరులు అడగగా ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయం అవసరం లేదని చెయ్యాలని సంకల్పం ఉంటే సరిపోతుందని ఆయన అన్నారు. నేను హాస్పిటల్ సందర్శించింది కూడా కేవలం మానవత దృక్పథంతోనే అని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తే బాగుంటుందని అది తన అభిప్రాయమని అన్నారు. భవిష్యత్తు గురించి ఇప్పుడే చెప్పలేను అని ప్రజలు ఆహ్వానిస్తే చెప్పలేమని ఆయన అన్నారు. రాజకీయ నాయకులు సక్రమంగా పనిచేస్తే నాలాంటి వారు రావలసిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పారమితలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్రీడా పోటీలు



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం న్యూస్) :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల క్రీడా దినోత్సవ వేడుకలు మంకమ్మతోట పారమిత క్రీడా మైదానంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడలలో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పారమిత పాఠశాలలో ఇటువంటి వినూత్న కార్యాక్రమాలను నిర్వహించడంలో ముందుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు డా ఇ ప్రసాద్ రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆటలు, పిల్లలకి ఎంతో శక్తిని ఇస్తాయి. ఆటలతో పాఠాలు, పాఠాలల్లో ఆటలు, పిల్లల్లో అరోగ్యాన్ని బుద్ధి బలాన్ని పెంచుతాయి. దానితో పాటు పిల్లలలో బ్యాలెన్సింగ్ చాలా మెరుగవుతుంది, నేటి సమాజంలో పిల్లల్లో చదువులతో పాటు, ఆటలు కూడా చాలా అవసరం ప్రతి పిల్లల్లో అవగాహన రావాలి. దాని కోసం మంచి ఆహార, ఆరోగ్యం పై అవగాహనని పెంపొందించాలని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయకర్తలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని నిరుపేదలైన దళితులకు పంచాలి


- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన దళితులు



**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన దళితులు హుజురాబాద్ ఆర్డీవో,జమ్మికుంట తహసిల్దార్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఏళ్ల తరబడి తిరిగిన తనుగుల రెవెన్యూ పరిధిలోని శంభునిపల్లి గ్రామపంచాయతీ కి సంబంధించిన బంచరాయి ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 308 గల 84 ఎకరాల ప్రభుత్వ భూమి ని కుష్టు వ్యాధి చే బాధపడుతున్న వారికి రిహాబిటేషన్ కొరకు ప్రభుత్వము వ్యవసాయ భూమిగా మలిచి వ్యవసాయం చేసుకొనుటకు వారు ఇచ్చినారు అక్కడ కుష్టివారిచే బాధపడుతూ ఉన్నటువంటి కుటుంబాలు జీవించుటకు ఇచ్చినారు కానీ అచట చాలా కుటుంబాలు వ్యాధి తగ్గి అక్కడి నుండి వెళ్లిపోయారు కొంతమంది చనిపోయారు కుష్టి వ్యాధి తగ్గి క్యాంపు నుండి వెళ్లిపోయారు అక్కడ కొంతమంది మాత్రమే ఉన్నారు వారికి సరిపడ భూమి ఉంచి మిగతా మిగులు భూమిని నిరుపేదలైన ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన శంభునిపల్లి దళితులకు ఇవ్వాల్సింది. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులల నరేష్ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కొత్తూరి రాజేల్లయ్య రాసపల్లి పోచయ్య కొత్తూరు నరసయ్య రాసపల్లి రాజు కొత్తూరి సంపత్ తదితరులు ఉన్నారు

## ముగిసిన సీపీఎం జిల్లా మహాసభలు

- నూతన జిల్లా కార్యదర్శిగా మిల్కూరి వాసుదేవరెడ్డి ఎన్నిక



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం న్యూస్) :** ఈనెల 29,30 తేదీలలో కరీంనగర్ జిల్లా 10వ మహా సభలు స్థానిక కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మూడు సంవత్సరాల ఉద్యమ చరిత్రను సమీక్షించుకొని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై జరిగే ప్రజా ఉద్యమాలను రూపొం దించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మిల్కూరివాసుదేవరెడ్డి జిల్లా కార్యదర్శి వర్గసభ్యులుగా గీట్ల ముకుందరెడ్డి,వర్ణ వెంకటరెడ్డి,గుడికందుల సత్యం,జీ.బీమాసాహెబ్ జిల్లా కమిటీ సభ్యులుగా యూ శ్రీనివాస్, సుంకరి సంపత్,ఎడ్ల రమేష్,వెల్మారెడ్డి రాజిరెడ్డి, శీలం అశోక్,డి.నరేష్ పటేల్,జి రాజేశం,కోనేటి నాగమణి,కొప్పుల శంకర్, మరొకరు కో-ఆప్షన్ సభ్యులుగా15 మంది తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి,రాష్ట్ర కమిటీ సభ్యులు జె .వెంకటేష్ తెలిపారు.

## జమ్మికుంటలో ఘనంగా బచ్చు రాజవీరు 50వ వర్ధంతి

- శివాలయంలో నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం
- తండ్రి వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కుమారుడు బచ్చు శివకుమార్





**జమ్మికుంట, నవంబర్30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి బచ్చు రాజా వీరు 50 వ వర్ధంతి వేడుకలను ఆయన కుమారుడు బచ్చు శివకుమార్ ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట మాజీ మండల అధ్యక్షుడు బచ్చు శివకుమార్ తన తండ్రి 50 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని శివాలయంలో నిరుపేదలకు అన్నదానము, వస్తదానం చేశారు. సుమారు 150 మంది నిరుపేదలకు లుంగీలు మహిళలకు చీరలు వితరణ చేశారు. అనంతరం బచ్చు శివకుమార్ దంపతులు మాట్లాడుతూ, మా తండ్రిగారైన బచ్చు రాజా వీరు మృతి చెంది 50 సంవత్సరాలు అవుతుందని వారి జ్ఞాపకార్థంగా 50వ వర్ధంతి వేడుకలను నేడు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం నిరుపేదలకు అన్నదానం వస్త్ర దానం చేయడం సంతోషాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు శివకుమార్ కుటుంబ సభ్యులతో పాటు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల వద్ద కాంగ్రెస్ నాయకుల సంబురాలు

- రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన కర్షకులు



**జమ్మికుంట, నవంబర్ 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట, ఇల్లంతకుంట, తనుగుల రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు రైతుల పండుగ సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: రైతాంగం రుణమాఫీ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా పలు సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకి శనివారం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు స్వీట్లు పంపిణీ చేసి వర్షం వ్యక్తం చేశారు ఆనాడు వైఎస్సార్ ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేసి రుణ విముక్తుల్ని చేశారని అదేవిధంగా రైతు పండించిన పంటను త్వరగా కొనుగోలు చేసి,రైతు ఖాతా నగదు జమ చేసి సన్న వడ్లకు ప్రతి క్వింటకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి మాట నిలుపుకున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగం కృతజ్ఞతలు దన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో రైతులు పుల్లూరి సదానందం, ఎర్రం సతీష్ రెడ్డి, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్,వంగ రామకృష్ణ,ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,పెద్ది కుమార్,గుడెపు ఓదెలు, గోపాల్ రెడ్డి,అరెల్లి రమేష్, బొమ్మిడి సతీష్ గౌడ్,మడెడ్ల రమేష్,తిరుపతి రెడ్డి, రెడ్డి,రాజిరెడ్డి,పరమేష్, తనుగుల అగ్రికల్చర్ అధికారి అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోల్పోయిన బాధలో దీక్షా దివస్ పేరుతో డ్రామా


- సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది
- కేటీఆర్ నీపేరూ నీచదువు రెండూ ఆంధ్రతో ముడిపడి ఉన్నాయి
- దోపిడీ చేసిన బీఆర్ఎస్ నాయకులకు తెలంగాణ అస్తిత్వంపై మాట్లాడే నైతిక హక్కులేదు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



**కరీంనగర్, నవంబర్ 30(నినాదంన్యూస్) :** తెలంగాణ రాష్ట్రాన్ని రేయింబవళ్లు తేడా లేకుండా దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబానికి బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ అస్తిత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అలుగునూరులో కేటీఆర్ మాట్లాడిన మాటలు వింటే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినప్పటికీ అహంకారం తగ్గలేదనేది స్పష్టంగా కనపడుతుందన్నారు. సోనియా గాంధీ ఆనాడు కరీంనగర్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక ఇబ్బందులను అధిగమించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే,పార్లమెంట్ లో యుపిఎ ప్రభుత్వం తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో కేసిఆర్ ఎక్కడున్నాడని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ దొంగ దీక్షతో తెలంగాణ ఏర్పడిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగనిరతితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే,గడచిన పదేళ్లు కేసిఆర్ కుటుంబం గడీలపాలనతో,భావితరాలకు లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందిని ఆరోపించారు. అసలు పేరు అజయ్ రావు ఉండగా రాజకీయ లబ్ధి కోసం ఎన్టీఆర్ మెప్పు కోసం కేసిఆర్ నీపేరు తారక రామారావు అని మార్చి ఆంధ్రాలో చదివించి అమెరికాకు పంపిస్తే తెలంగాణ ఉద్యమం పేరుతో గోతికాడి నక్కలా వచ్చి, ఇతరుల సీటును లాక్కొని నాయకుడివైన నువ్వు, కరీంనగర్ గడ్డ మీద కొచ్చి నీతులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అధికారమిస్తే ఎన్నో కళలుగన్న రాష్ట్రాన్ని బాగుచేయల్సిందిపోయి కుటుంబ పాలనతో ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్ల రూపాయలు దండుకుని నీతులు మాట్లాడితే ఎట్లా కేటిఆర్ అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ప్రజలు బాధ్యత ఇస్తే ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ లో పడుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఉనికిని చాటుకునేందుకు దీక్ష దివస్ పేరుతో అలుగునూరులో ఒక్క రోజు డ్రామా నడిపారని ప్రజలు వీరిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. గడీల పాలనను గద్దె దించి ఏడాది కాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజా పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,జీడి రమేష్,దన్నాసింగ్,పొరండ్ల రమేష్,కుర్ర పోచయ్య,ఖాజా ఖాన్,శేహెన్ష,అమేర్, అష్రఫ్, సుదర్శన్,మాసుం ఖాన్, బషీర్, హనీఫ్,ఆంజనేయులు, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతుల పండుగ

**నినాదం న్యూస్, కోరుట్ల (నవంబర్ 30) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగలో భాగంగా కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదికలో ఘనంగా రైతుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు నాయకులు అధికారులు మహబూబ్నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమాన్ని వీక్షించారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఇచ్చిందని, గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రెండు రోజులలో రైతుల ఖాతాలో బోనస్ తో పాటు జమ చేస్తుందని రైతులు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ నాగమణి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, డైరెక్టర్లు అమరేందర్, అశోక్,సింగిల్ విండో చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, నాయకులు గడ్డం వెంకటేష్ గౌడ్,పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ రెడ్డి,ముక్కెర లింబాద్రి,నేమూరి భూమయ్య,



## విధుల్లో చేరిన నూతన కానిస్టేబుళ్లు

- కరీంనగర్ కమీషనరేట్ కి 349 నూతన కానిస్టేబుళ్ల కేటాయింపు
- ట్రైనింగ్ ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయింపు
- విధుల్లో చేరే నూతన కానిస్టేబుళ్లకు బ్రీఫింగ్ నిర్వహించిన
- పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం న్యూస్) :** కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్లు పురుషులు 150 మంది మహిళలు 86 కాగా , ఏ ఆర్ కానిస్టేబుళ్లు పురుషులు- 95 మంది మహిళలు 18 మంది కేటాయించబడ్డారని కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. వారు విధుల్లో చేరేందుకు శనివారంనాడు కమిషనరేట్ లో హాజరయ్యారు. కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి పోలీస్ కమీషనర్ పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు. తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు. ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్ లో ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో ధరించాక అంతే భాద్యతగా వ్యవహరించాలన్నారు .క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు. నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమీషనర్ తెలిపారు. శనివారం విధిగా కేటాయించబడిన పోలీస్ స్టేషన్లలో విధుల్లో చేరాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ ,ఏ వో మునిరామయ్య , ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐ లు రజినీకాంత్ , జానీమియా , కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి లు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్

- ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి
- జగిత్యాల పట్టణంలోని 1500 ఆటోలకి క్యూ ఆర్ కోడ్ తో అనుసంధానం
- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల, నవంబర్30 (నినాదం న్యూస్):** ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు, సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను మై ఆటో ఇస్ సేఫ్ మై ఆటో ఇస్ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ గ్రౌండ్ లో శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో సుమారు 1500 ఆటో లకు ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా స్టిక్కరింగ్ చేయడం జరిగిందని తెలిపారు. రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు ఈ స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న మీరు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్ట్స్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్ కి చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టిక్కరింగ్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ, ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. ఎస్పీగారు స్వయంగా ఆటో లో కూర్చొని కోడ్ ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితి మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ఆర్ టి ఓ శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణ రెడ్డి,కోడ్ రూపకర్త రమేష్ రెడ్డి , ఆర్ ఐ వేణు, ట్రాఫిక్ ఎస్. ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల శ్రేయస్సే పరమావధిగా పని చేస్తా

- ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరుకై కృషి
- రియింబర్స్‌మెంట్ విడుదలకు కృషి చేస్తా
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, నవంబర్ 30(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్టు బధ్రులను కలిసి ఓటు పై అవగాహన కల్పించి మద్దతు కోరడం జరిగింది. ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలతో సమావేశమై ప్రైవేట్ విద్యాసంస్థల సంరక్షణ చట్టానికి కృషి చేస్తానన్నారు. 22 ఏళ్లుగా ట్రస్మా సంఘాన్ని స్థాపించి తెలంగాణలో ఉన్న దాదాపు 272 మండలాలు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకున్న అన్నారు. ప్రజా సమస్యలు తెలిసినవాడిగా పట్టభధ్ర సమస్యలపై అవగాహన ఉన్నవాడిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభధ్రుల శ్రేయస్సే లక్ష్యంగా నాయకుడిలా కాదు సేవకుడినై వస్తున్నా అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. వేలకోట్ల సంపాదనకో లేక సంపాదించింది కాపాడడానికి రావట్లేదని ప్రజా శ్రేయస్సు కొరకు పట్టభధ్రుల సేవ కొరకు వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రస్మా ఉధ్యక్షుడు పచ్చునూరి సురేందర్, కరీంనగర్ ట్రస్మా బాధ్యులు ప్రైవేట్ స్కూల్స్ యజమానులు జక్కుల గిరిబాబు, బండ శ్రీకాంత్, సవాసి రాజయ్య, వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ, కామరావు చెన్నప్ప, అబ్బుజర్ మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లం, పసుపు
# నీళ్లను తాగితే..

శరీరాన్ని వెచ్చగా ఉంచే ఆహారాలను తీసుకుంటున్నారు. అయితే శరీరాన్ని వెచ్చగా ఉంచే ఆహారాలతోపాటు ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలను కట్టడి చేసేందుకు కూడా పలు ఆహారాలను తీసుకుంటున్నారు. అయితే ఇలాంటి ఆహారాల విషయానికి వస్తే అల్లం, పసుపు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్యులు అంటున్నారు. ఈ సీజన్‌లో ఉదయాన్నే అల్లం రసంలో కాస్త పసుపు కలిపి తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. లేదా నీటిలో అల్లం వేసి మరిగించి అందులో కాస్త పసుపు కలిపి తాగాలని అంటున్నారు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని అంటున్నారు.



**సీజనల్ వ్యాధులకు చెక్..**
రోజూ ఉదయం పరగడుపునే నీటిలో అల్లం వేసి మరిగించి అనంతరం అందులో కాస్త పసుపు వేసి కలిపి తాగితే దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. శరీరంలోని కఫం మొత్తం కరిగిపోతుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. చలికాలంలో నరాలు అన్నీ బిగుసుకుపోయి సాధారణంగానే చాలా మందికి కీళ్లు, మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. అయితే దీన్ని నివారించేందుకు గాను అల్లం, పసుపు నీళ్లు ఎంతో దోహదపడతాయి. ఈ నీళ్లను రోజూ పరగడుపునే తాగుతుంటే కీళు ్ల, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**చర్మ సంరక్షణ..**
చలికాలంలో అందరి చర్మం పగులుతుంది. దీంతో అంద విహీనంగా చర్మం కనిపిస్తుంది. అయితే ఇందుకు గాను ఖరీదైన క్రీములు, గట్రా రాయాల్సిన పనిలేదు. ఉదయాన్నే పరగడుపునే అల్లం, పసుపు నీళ్లను తాగితే చాలు, చర్మానికి తేమ లభించి మృదువుగా మారుతుంది. చర్మం పగలడం తగ్గుతుంది. అలాగే చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శరీరంలోని వాపులను తగ్గించడంలోనూ ఈ నీళ్లు ఎంతో ఉపయోగపడతాయి. చలికాలంలో వచ్చే వాపులను తగ్గించుకునేందుకు ఉదయాన్నే అల్లం, పసుపు నీళ్లను తాగాల్సి ఉంటుంది.

**హార్ట్ ఎటాక్ రాకుండా..**
అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఫలితంగా క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. పసుపులోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువే. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. రోజూ ఉదయం అల్లం, పసుపు నీళ్లను తాగడం వల్ల గుండెకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చలికాలంలో అల్లం, పసుపు నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చని డాక్టర్లు చెబుతున్నారు.

## పనస గింజలు తింటే..
# ఇన్ని లాభాలా..!

పనస పండు.. దాదాపు అందరికీ తెలుసు.. పనస పండు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే చాలా మంది పనస పండు తిని గింజలు పక్కన పడేస్తుంటారు. ఈ పనస గింజల వల్ల కలిగే ఉపయోగాలు చాలానే ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..



**పనస గింజల వల్ల ఉపయోగాలు..**

పనస గింజల్లో ప్రొటీన్లు, ఫైబర్ విటమిన్లు %ూ,జ,జు,దీ%, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

**మలబద్ధకాన్ని నివారించడంలో సహకరిస్తాయి..**

పనస గింజలలోని ఫైబర్ మలబద్ధకాన్ని నివారించడంలో సాయం చేస్తుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పనస గింజలలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించేలా చేస్తాయి.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి..**

పనస గింజలు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. పనస గింజల్లో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన ఖనిజాలు. పొటాషియం రక్తనాళాలను సడలించి గుండె వ్యవస్థను మెరుగ్గా ఉంచుతుందని వివరిస్తున్నారు.

**బరువు తగ్గడంలో సహాయపడతాయి..**

బరువు తగ్గాలనుకునే వారికి పనస గింజలు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. పనస పండు గింజలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్రరక్తకణాలను పెంచడంలో ఉపయోగపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..**

పనస గింజలు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. ఇవి ముడతలను తగ్గించడం, జుట్టు రాలడాన్ని నివారించడంలో సాయపడతాయి.

## కరివేపాకులను
# నమిలి తింటే..?





దాదాపుగా చాలా మంది ఇళ్లలోనూ కరివేపాకు చెట్టు ఉంటుంది. దీంతో వంటల్లోకి కరివేపాకు కావల్సి వచ్చినప్పుడు వెంటనే ఆ చెట్ల నుంచి ఆకులను తెంపి కూరల్లో వేస్తుంటారు. అయితే కూరల్లో కరివేపాకులను వేసే మాట వాస్తవమే అయినప్పటికీ చాలా మంది కరివేపాకును పక్కన పెట్టేస్తుంటారు. కరివేపాకును తినేందుకు చాలా మంది ఇష్టపడరు. కానీ కరివేపాకును పక్కన పెడితే అనేక లాభాలను కోల్పోయినట్లేనని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా కరివేపాకులను ఉదయం పరగడుపునే తింటే అనేక ఆరోగ్య ప్రయోజనలను పొందవచ్చని, పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు అంటున్నారు. కరివేపాకులను కొన్ని తీసుకుని రోజూ ఉదయం పరగడుపునే నమిలి తినాలని, దీంతో ఎన్నో లాభాలను పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

**జీర్ణ సమస్యలకు..**




కరివేపాకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రోజూ సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు రోజూ కరివేపాకులను నమలడం వల్ల అద్భుతమైన రిలీఫ్ వస్తుంది. దీంతోపాటు అసిడిటీ నుంచి కూడా బయట పడవచ్చు. కరివేపాకుల్లో కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి డ్యామేజ్ అయిన జుట్టున రిపేర్ చేస్తాయి. దీంతో జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు పొడవుగా పెరుగుతుంది. జుట్టు నల్లగా కూడా మారుతుంది. శిరోజాలకు సంబంధించిన అన్ని రకాల సమస్యల నుంచి బయట పడవచ్చు.

**షుగర్ లెవల్స్..**




కరివేపాకులను పరగడుపునే నమలడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. శరీరం ఇన్సులిన్‌ను మరింత వేగంగా గ్రహిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కరివేపాకులను తినడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. శరీరంలోని కొవ్వు కరుగుతుంది. మనం తినే ఆహారాలలో ఉండే కొవ్వును శరీరం నిల్వ చేయకుండా చూసుకోవచ్చు.


**లివర్ ఆరోగ్యానికి..**



కరివేపాకులను తినడం వల్ల లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. లివర్‌లోని వ్యర్థాలు సైతం బయటకు పోతాయి. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. మద్యం అధికంగా సేవించేవారు కరివేపాకులను తింటే లివర్‌పై పడే ప్రభావం తగ్గుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కరివేపాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతి పెరుగుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. కరివేపాకులను తింటే శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కనుక రోజూ కరివేపాకులను పరగడుపునే తినడం మరిచిపోకండి.

కరివేపాకులను తినడం వల్ల శరీరం డిటాక్స్ అవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా ఊపిరితిత్తులు శుభ్రంగా మారుతాయి. దీంతో శ్వాస కోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

## ఆ కాఫీతో సులభంగా
# బరువు తగ్గొచ్చు!



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. ఇది ఆరోగ్యానికి ఒక వరంలాగా భావిస్తారు. పసుపులో ఉండే ఎన్నో పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే, పసుపును కాఫీలో కలుపుకుని కూడా తీసుకోవచ్చన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. పసుపుతో కాఫీని చేసుకుని తాగడం వలన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఇక్కడ తెలుసుకుందాం..

బరువు తగ్గాలనుకునే వారికీ పసుపు కాఫీ చాలా మంచిది. ఈ కాఫీని క్రమం తప్పకుండా తీసుకోవడం వలన శరీరం జీవక్రియ పెరుగుతుంది. ఇది బరువు తగ్గడంలో కీలక పాత్ర వహిస్తుంది. మంచి ఫలితాలను పొందడానికి, కాకపోతే, పసుపు కాఫీని మితిమీరి తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు.పసుపు కాఫీ తీసుకోవడం వలన ఎసిడిటీ , కడుపు సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇది కాకుండా, పసుపు కాఫీ ఎముకలను బలపరుస్తుంది. అంతే కాకుండా, కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు ఈ కాఫీ తీసుకుంటే ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# ఆసియా అభివృద్ధి బ్యాంకు వద్ద కేంద్రం 98 మిలియన్ల రుణం.. ఎందుకంటే..?!

ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) వద్ద కేంద్ర ప్రభుత్వం 98 మిలియన్ డాలర్ల రుణం తీసుకున్నది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపు కోసం కేంద్రం ఈ రుణం తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ శుక్రవారం ప్రకటించింది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపునకు.. ఆయా పంటలకు చీడ పీడల నివారణకు ఈ రుణం ఉపయోగిస్తామని ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 'బిల్డింగ్ ఇండియా'స్ క్లీన్ ప్లాంట్




ప్రోగ్రామ్' అనే అంశంపై జరిగిన ఒప్పందం మీద ఆర్థిక శాఖ

ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి జుహీ ముఖర్జీ, ఏడీబీ ఇండియా ప్రతినిధి కైవై యేయో సంతకాలు చేశారు. ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత జూహీ ముఖర్జీ స్పందిస్తూ.. 'రైతులకు ఆరోగ్యకరమైన పంటల దిగుబడి పెంచడానికి ఏడీబీ నిధులను వినియోగిస్తాం' అని పేర్కొన్నారు. భారత్ ఆత్మ నిర్భర్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ (సీపీపీ) కింద ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఏడీబీ ప్రతినిధి కైవే యేయో తెలిపారు.

# ఈ స్పెషల్ ఎఫ్‌డీలో డిపాజిట్ గడువు పొడిగింపు..!

ప్రముఖ ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన ఇండియన్ బ్యాంక్ తమ కస్టమర్ల కోసం అధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తూ ఇటీవలే ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ లను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. Ind super, Ind supreme పేరుతో వీటిని ప్రవేశ పెట్టింది. Ind super స్కీమ్ ను 400 రోజుల టెన్యూం తో తీసుకురాగా.. Ind supreme స్కీమ్‌ను 300 రోజుల టెన్యూర్ తో ప్రవేశపెట్టింది. అయితే ఈ స్పెషల్ స్కీమ్ లలో డిపాజిట్ చేయడానికి 30 నవంబర్ 2024 వరకు గడువు ఉండేది. ఇప్పటికే పలు మార్లు ఈ స్కీమ్ గడువు పొడిగించిన ఇండియన్ బ్యాంక్ తాజాగా మరోసారి పెంచింది. ఈ ఎఫ్‌డీల కాలవ్యవధిని 31 మార్చి 2025 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

కాగా Ind supreme 400 డేస్ స్పెషల్ ఎఫ్‌డీలో రూ. 10 వేల నుంచి రూ. 3 కోట్ల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ పథకం కింద సాధారణ డిపాజిటర్లకు 7.30 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక Ind supreme 300 రోజుల ప్రత్యేక ఎఫ్‌డీలో రూ. 5 వేల నుంచి రూ. 3 కోట్ల డిపాజిట్ లపై సాధారణ డిపాజిటర్లకు 7.5 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.55 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం వడ్డీ లభిస్తుంది.

నినాదం మార్కెట్

## ఫేక్ ట్రేడింగ్ యాప్‌తో
# రూ. 91 లక్షల నష్టం..
## నితిన్ కామత్ అలర్ట్



రోజురోజుకు సైబర్ మోసాలు క్రమంగా పంజుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి ఫేక్ ట్రేడింగ్ యాప్ కారణంగా ఏకంగా రూ. 91 లక్షలు కోల్పోయాడు. ఈ విషయాన్ని ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ జెరోధా సహ వ్యవస్థాపకుడు, %జజూ% నితిన్ కామత్ ప్రస్తావించి కీలక విషయాన్ని తెలిపాడు.

దేశంలో సైబర్ మోసాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో మోసం వెలుగులోకి వచ్చింది. ఓ నకిలీ ట్రేడింగ్ యాప్ కారణంగా ఓ వ్యక్తి స్టాక్ మార్కెట్లో ఏకంగా రూ. 91 లక్షలు కోల్పోయాడు. దీంతో దేశంలో పెరుగుతున్న ఆర్థిక మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ జెరోధా సహ వ్యవస్థాపకుడు, %జజూ% నితిన్ కామత్ ప్రజలకు సూచించారు. స్టాక్ మార్కెట్ కుంభకోణాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ క్రమంలో బెంగళూరు వ్యక్తి రూ. 91 లక్షలు పోగొట్టుకున్న వార్తను పంచుకుంటూ కామత్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఈ విషయాన్ని పంచుకున్నారు.

## కేర్ హాస్పిటల్స్,
# ఆస్టర్ డీఎం విలీనం..
**మూడో అతిపెద్ద వైద్య సేవల సంస్థగా ఆవిర్భావం..!**



కార్పొరేట్ వైద్య సేవ సంస్థలైన కేర్ హాస్పిటల్స్ , ఆస్టర్ డీఎం లిమిటెడ్ విలీనం కానున్నాయి. ఈ మేరకు పరస్పర అంగీకార ఒప్పందం కుదుర్చుకున్నట్లు రెండు సంస్థలు ప్రకటించాయి. ఈ విలీనంతో దేశీయంగా మూడో అతిపెద్ద కార్పొరేట్ హాస్పిటల్ చెయిన్గా ఆవిర్భవించనుంది. దీంతో దేశంలో ఈ సంస్థకు 27 నగరాల్లో 38 హాస్పిటల్స్, 10,150 బెడ్స్ ఉంటాయి. ఇక 2027 వరకు మరో 3,500 పడకలును పెంచుకునేందుకు ప్రణాళికలు రెడీ చేశాయి. ఈ రెండు హాస్పిటల్స్ విలీనంతో ఏర్పడే సంస్థను ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ గా వ్యవరిస్తారు. విలీనం తర్వాత ఆస్టర్ డీఎం షేర్ హోల్డర్లకు 57.3 శాతం, కేర్ హాస్పిటల్స్ షేర్ హోల్డర్లకు 42.7 శాతం వాటాలు దక్కనున్నాయి. ఆస్టర్ డీఎం ఫౌండర్ ఆజాద్ మూపెన్ఎ గ్జిక్యూటివ్ ఛైర్మన్ హోదాలో కొనసాగుతారు. ఇక కేర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా సీఈఓగా పని చేస్తారు.

# సామాన్యులకు మరో షాక్..
## సబ్బుల ధరల పెంపు..!




సామాన్యులకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే పలు వస్తువుల ధరల పెరుగుదలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఈ వార్త షాకింగ్ అనే చెప్పాలి. ఇదిలా ఉంటే తాజాగా దేశంలో సబ్బుల ధరలను పెంచుతూ పలు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. హిందుస్థాన్ యూనీలీవర్ లిమిటెడ్ , విప్రో, గోద్రెజ్‌లాంటి దిగ్గజ ఎఫ్ఎంసీజీ కంపెనీలుసంతూర్, డవ్, లక్స్, లైఫ్ బాయ్, పియర్స్, రెక్సోనా తదితర సబ్బుల ధరలను 7 నుంచి 8 శాతం పెంచాయి. సబ్బుల తయారీలో ప్రధాన ముడి సరుకైన పామ్ ఆయిల్ధరలు ఈ ఏడాది ప్రారంభం నుంచి 35-40 శాతం పెరిగాయి. దీంతో సబ్బుల రేట్లను పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. అలాగే స్నానపు సబ్బులతో పాటు స్కిన్ క్లీనింగ్ క్రీమ్‌ల రేట్లను కూడా కంపెనీలు పెంచాయి. ఇక ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఉత్పత్తి తగ్గడంతో ఇటీవల ఎఫ్ఎంసీజీ కంపెనీలు కాఫీ(, టీ పౌడర్ ధరలను 25 శాతం పెంచిన విషయం తెలిసిందే.

# తగ్గిన గోల్డ్ ధరలు



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగిన బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఈ మధ్య కాలంలో గోల్డ్ ధరల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి. ఈ రోజు గోల్డ్ ధరలు తగ్గాయి. ప్రధాన నగరాలైన హైద్రాబాద్, విజయవాడలో నిన్నటి ధరల మీద పోల్చుకుంటే 22 క్యారెట్ల బంగారం ధర పై రూ.100 తగ్గి రూ.71,500 ఉండగా.. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర పై రూ.110 తగ్గి రూ.78,000 గా ఉంది. వెండి ధరలు కిలో రూ. 1,00,000 గా ఉంది.

**హైదరాబాద్లో ఎంతంటే**

22 క్యారెట్ల బంగారం ధర - రూ.71,500
24 క్యారెట్ల బంగారం ధర - రూ.78,000
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే
22 క్యారెట్ల బంగారం ధర రూ.71,500
24 క్యారెట్ల బంగారం ధర రూ.78,000

## సీఎం పెద్దపల్లి పర్యటనను విజయవంతం చేయాలి

**పెద్దపల్లి,నవంబర్ 30(నినాదం న్యూస్):**



ఈ నెల 4న పెద్దపల్లిలో జరిగే సిఎం సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో జన సమీకరణ మరియు తదితర అంశాలపై పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి మండలం మరియు పెద్దపల్లి పట్టణ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దేశ చరిత్రలోనే 2 లక్షల రుణమాఫీ చిరస్థాయిగా నిలుస్తుంది

### -పిఏసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్

**సుల్తానాబాద్, నవంబర్ 30 (నినాదం న్యూస్):**



దేశ చరిత్రలోనే 2 లక్షల రుణ మాఫీ చిరస్థాయిగా నిలుస్తుంది అని పిఏసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ రైతులకు పిలుపు నిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం లో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు పం డగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. సంఘ పరిధిలో 1124 మంది రై తులకు ఇప్పటివరకు 6,95,96,449 రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. అలాగే 10 సెంటర్లో వ రి ధాన్యం కొనుగోలు జరుగుతుందని, కాంగ్రెస్ ప్ర భుత్వం 1,59,25,000 రూపాయలు సన్నవడ్లకు బోనస్ 505 మంది రైతుల ఖాతాల్లోకి జమ చేసిం దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బంద గోపయ్య, ముద్దసాని సురేష్ రెడ్డి, మేకల రాజయ్య, క్యాదాసులచ్చయ్య, మనపాటి పోచమ్మ, గెల్లు పద్మ, పోతర్ల కనకమ్మ, సంఘ కా ర్యదర్శి బూరుగు సంతోష్ తో పాటు రైతులు సం ఘ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వ చెలగాటం

- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్
- 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

**సుల్తానాబాద్, నవంబర్ 30 (నినాదం న్యూస్):**



గురుకుల విద్యార్థుల ప్రాణాల తో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని రాష్ట్ర సంయుక్త కార్యద ర్శి మల్యాల రాకేష్ అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఏబీవీపీ నూతన కార్యవ ర్గం ఎన్నిక రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రభుత్వం గురుకుల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆ డుకుంటుందని అని అన్నారు. మధ్యాహ్న భోజ నం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థు లు అస్వస్థకు గురయ్యారని పేర్కొన్నారు. ఏడాది 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గుర య్యారని తెలిపారు. 51 మంది విద్యార్థులు ప్రా ణాలు కోల్పోయిన, రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్క డే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుందని, సీఎం ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితా లను బాగు చేయాలనిడిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్ర వీణ్, నగర కార్యదర్శి మెడుగు సిద్ధార్థ, నాయ కులు వినయ్, ఆశిష్, గణేష్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

**ధర్మారం నవంబర్ 30 (నినాదం న్యూస్):**



టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈరోజు గురుకులాల బాట కార్యక్రమాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో చేపట్టారు ఇందులో భాగంగా మల్లాపూర్ గురుకుల పాఠశాలను సంద ర్శించడానికి మండల పార్టీ అధ్యక్షులు రాచూరీ శ్రీధర్ ఆధ్వర్యంలో వెళ్లగా ప్రధానోపాధ్యాయులు అనుమతి ఇవ్వకపోవడంతో అలాగే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కూడా మధ్యలోనే అరెస్టు చేశారని ఆగ్రహించిన పార్టీ శ్రేణులు జాతీయ రహదారిపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడి 11 నెలలు కావస్తున్న సమయంలో దాదాపు గురుకులాలలో 52 మంది విద్యార్థులు చనిపోయారని ఇందులో 38 మంది ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నుంచి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలతోనే సమయం సరిపోతుందని ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్రావు , గుర్రం మోహన్ రెడ్డి బలరామిరెడ్డి, కొత్త మోహన్ ఆవుల లత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**మంథని టౌన్ నవంబర్ 30 (నినాదం న్యూస్) :**



మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో శనివారం తెల్లవారుజామున మంథని సీఐ బి రాజు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంథని సిఐ బి రాజు ప్రజలతో సమావేశం నిర్వ హించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో యువత వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాలను పరిశీలించి ఎలాంటి సరైన పత్రాలు లేనటువంటి 50 ద్విచక్ర వాహనాలు ,రెండు ఆటోలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలోని యువత గంజాయి, మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ వాటి వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. గంజాయి మరియు మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని పేర్కొంటూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి గొడవలలో తలదూర్చకూడదని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వివిధ గవర్నమెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చినందున చదువుకున్న యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్, మెసేజ్లు వచ్చిన మిమ్మల్ని ఎటువంటి ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు..మహిళలు, చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, కాలనీలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడిన, మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సిఐ వెంట మంథని ఎస్సై రమేష్, రామగిరి ఎస్సై చంద్రకుమార్, ముత్తారం ఎస్సై నరేష్, మరియు మంథని సర్కిల్ లోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసింది

- ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు
- యువ వికాసం పేరుతో దగా చేసిన చరిత్ర కాంగ్రెస్ దే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని నవంబర్ 30( నినాదం న్యూస్):**
గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అన్ని వర్గాలను మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం ముత్తారం మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. ఐదు లక్షల కాదు ఐదు రూపాయలు ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్థులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. యువ వికాసంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇంటర్నేషనల్ స్కూల్కు శంఖుస్థాపన చేశారా అని ప్రశ్నించారు. మానీఫెస్టో కమిటి చైర్మన్గా 420హామీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్లో ప్రజలు తిరుగుబాటు చేయడం మూలంగానే ప్రభుత్వం తగ్గిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైసీపీ సుదాటి రవీందర్ రావు,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ ఎంపీపీ అతే చంద్రమౌళి, బీసీ సెల్ అధ్యక్షుడు చల్ల సమ్మయ్య పటేల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సెస్టో బాల్ జాతీయ స్థాయి

## పోటీలకు గాయత్రి విద్యార్థుల ఎంపిక

- జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ చూపాలి
- విద్యార్థులను అభినందించిన జాయింట్ కలెక్టర్



**పెద్దపల్లి,నవంబర్ 30(నినాదం న్యూస్):**
సెప్టో బాల్ జాతీయ స్థాయి పోటీలకు 6గురు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎంపికైనట్లు గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ సెప్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20 న జగిత్యాలలో నిర్వహించిన స్టేట్ టీమ్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలెక్షన్స్ ట్రయల్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినులు అల్లెంకి మహాలక్ష్మి,కర్ర రుహిక,భుక్యా గీతిక, పెద్ది వెంకట్ మాధవ్ లు,8 వతరగతి కి చెందిన అచ్చ లాస్య ప్రియ,భూక్యా నందిని లు అద్భుత ప్రతిభ చూపి, డిసెంబర్ 6,7,8 వ తేదీల్లో పంజాబ్ లోని సునామ్ లో జరిగే జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేవలం చదువు పైనే దృష్టి పెట్టకుండా శారీరక, మానసిక వికాసం లో ముఖ్య పాత్ర పోషించే క్రీడల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ,రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా కృషి చేస్తూ,పాఠశాలకు, జిల్లాకు గొప్ప పేరు తెస్తూ పెద్దపల్లి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయి లో పెంచేలా కృషి చేస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు.అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయి లో కూడా అద్భుత ప్రతిభ చూపి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరుతూ,విజేతలైన విద్యార్థులను,పి.ఇ.టి.స్రవంతి లను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ బాగుంటుంది


**సుల్తానాబాద్, నవంబర్ 30 (నినాదం న్యూస్):**




క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు పిలుపునిచ్చారు. శనివారం బాల శక్తి మెగావారి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యా సం స్థలవారి సౌజన్యంతో సుల్తానాబాద్ మండలం గ ర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9,10 వ తరగతుల విద్యార్థులకు వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.అనంతరంఆయనమాట్లాడుతూ, క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ బాగుంటుందని సూచిం చారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ,మట్టిలోమాణిక్యాలనువెలికితీసేందుకుప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయిం చడం జరిగిందన్నారు.అలాగే ఒలంపిక్స్,అంత ర్జాతీయస్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగం లో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు.సుల్తానాబాద్ మండ లం క్రీడలకు పుట్టినిల్లు అని,గర్రెపల్లి లో వాలీబాల్ క్రీడాలను నిర్వహించడం అభినందనీయమని అ ని పేర్కొన్నారు.క్రీడాకారులకు తాను ఎప్పుడు అం డగా ఉంటానని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్య క్షుడు జూపల్లి తిరుమలరావు,కన్న రమేష్, శ్రీ చై తన్య విద్యాసంస్థలయాజమాన్యం ఉపాధ్యాయు లు క్రీడాకారులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పా ల్గొన్నారు.

## హిందువులు భగవత్‌గీతను పఠనం చేయాలి


**పెద్దపల్లి,నవంబర్30(నినాదం న్యూస్):**



జిల్లాకేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఈ నెల 2న జరగబోవు శ్రీశ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను విజయవంతం చేయాలని, విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హిందువులు తమ జీవితంలో ఒక్కసారైనా భగవద్గీతని ఖచ్చితంగా చదవాలన్నారు.మానవ జీవన విధానమును తెలియజేసే భగవద్గీతను పఠనం చేయడం వల్ల జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా,సమస్యలను ఎదిరించి జీవనం కొనసాగించేలా భగవద్గీత మార్గదర్శనం చేస్తుందన్నారు. ముఖ్యంగా పిల్లలకు భగవద్గీతని నేర్పించాల్సిన అవసరం ప్రస్తుత సమాజంలో ఉందని,అందుకోసమే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రవి తెలిపారు. పోటీలలో భాగంగా భగవద్గీతలోని 5వ అధ్యాయం కర్మ సన్యాసి యోగం శ్లోకాలు కంఠస్తం చేయవలసి ఉంటుందని,ప్రాథమిక వర్గం 3,4,5 తరగతుల వారికి 1నుండి 10శ్లోకాలు, మాధ్యమికవర్గం 6,7 తరగతుల వారికి 1నుండి 17శ్లోకాలు ఉన్నతవర్గం 8,9,10 తరగతుల వారికి 1నుండి 24శ్లోకాలు కఠస్తం చేయ వలసి ఉంటుందని ఆయన వివరించారు. జిల్లాస్థాయి భగవద్గీత పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం,ప్రశంసాపత్రం అందించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. తదితర విషయాలకోసం 63050 41237 నంబరులో సంప్రదించవచ్చునని బొమ్మకంటి రవి కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాలపై నమ్మకం సన్నగిల్లుతుంది

- ప్రతిపక్షాలపై దాడులకే ప్రాముఖ్యత
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని నవంబర్ 30 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గురుకులాలపై నమ్మకం సన్నగిల్లితోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో కొన్ని సమస్యలు పరిష్కారం అయినా మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక విద్యార్థి అస్వస్థతకు గురై ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం పరిపాలనను మరిచి ప్రతిపక్షాలపై దాడులకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో ఏడాదైన ఒక విధానం చెప్పడం లేదని గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, మోడల్ స్కూల్‌లలో విద్యార్థులను చేర్పిందుకు రికమండేషన్లు ఉండేవని, కానీ ఈనాడు రేవంత్ సర్కార్‌లో గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులకు వెళ్లిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,మోడల్ స్కూల్‌ల్లో అన్ని వసతులు కల్పించి బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం మోడల్ స్కూల్స్‌లో వంట గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన పేదింటి విద్యార్థులు చదువుకునే గురుకులాలు, మోడల్ స్కూల్ల బలోపేతం చేయాలని, మంచి వాతావరణం, నాణ్యమైన భోజనం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2 నుంచి కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం



**ధర్మారం నవంబర్ 30 ( నినాదం న్యూస్) :**
నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో డిసెంబర్ 2 నుండి 15 వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఆశా కార్యకర్తలు ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ సర్వే చేస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత తెలిపారు. కుష్టి వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియ%శీ% లేప్రే అని క్రిమి ద్వారా సంక్రమిస్తుందని వెంటనే చర్మం ముద్దు వారి తెల్లటి ఎర్రటి రాగి వర్ణము మచ్చలు చర్మంపై ఏర్పడతాయని ఈ వ్యాధి వచ్చిన అంగవైకల్యం కలిగి ఉంటారని అన్నారు కావున ఆశ కార్యకర్తలు ప్రతి ఒక వ్యక్తి ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే పేరు నమోదు చేసుకొని చికిత్స తీసుకోవాలని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ డిసెంబర్ 2 నుండి 15 వరకు జరిగే సర్వేలో ఆశ కార్యకర్తలకు సహకరించాలని ప్రజలను డాక్టర్ సుస్మిత కోరారు.

## రెగ్యులర్ చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మంథని టౌన్ నవంబర్ 30 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని మండల విద్య వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు భోజన విరామ సమయంలో తమను రెగ్యులర్ చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన తెలియజేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 13న 2023 సంవత్సరంలో అధికారంలోకి రాకముందు హనుమకొండ సమగ్ర శిక్ష దీక్ష శిబిరంలో ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. రెగ్యులర్ చేసేంతవరకు తమ నిరసనను ఆపబోమని ప్రభుత్వం వెంటనే పే స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఆర్పిల జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మల్లన్న, మండల జేఏసీ అధ్యక్షురాలు కొత్త వడ్ల సుప్రజ , ఐ ఈ ఆర్ పి లు శ్రీనివాస్, సౌజన్య, సి ఆర్ పి లు రాధిక, స్వప్న సీసీఓ శ్రీనివాస్ ,పి టి ఐ లు వీరేశం, ధనుంజయ్, కృష్ణ, చంద్రమౌళి, మెసేజర్ ఓదెలు పాల్గొన్నారు.

## మరొకరిపై పులి దాడి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (నినాదం న్యూస్) :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం దుబ్బగూడలో రైతు సురేష్ పై శనివారం పులి దాడి చేసింది. పొలంలో పనిచేస్తుండగా పులి దాడి చేయడంతో సురేష్ మెడపై ఘాటు పడింది. సమీపంలో ఉన్న కూలీలు కేక వేయడంతో పులి పారిపోయింది. ఈ ఘటనలో గాయపడిన సురేష్ ను చికిత్స కోసం అటవీ సిబ్బంది మొదటగా సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సురేష్ ను మంచిర్యాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు సిర్పూర్ ఎఫ్ ఆర్ ఓ ఇక్బాల్ తెలిపారు. పులి సంచారంపై ఆచూకి కోసం గత రెండు రోజులుగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అటవీ అధికారులు తెలిపారు. ప్రజలు చేన్లలో పత్తి తీయడానికి కొన్ని రోజులపాటు వెళ్ళవద్దని అటవీ అధికారులు గ్రామాలలో హెచ్చరికలు జారీ చేశారు.

## గల్ఫ్ కార్మిక కుటుంబాలకు
# సర్కార్ చేయూత
### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, నవంబర్ 30(నినాదం న్యూస్):** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్ ఆర్ ఐ పాలసీ అమలు చేయడం వల్ల కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన ఐదుగురు గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 25 లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు డాక్టర్ సంజయ్ కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమమని అన్నారు. ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో ఐదు లక్షలు పరిహారం అందుతుందన్నారు. గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల, ఎన్ ఆర్ ఐ సంఘాలు ఈ పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించారన్నారు. ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారని అన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యం పెంచిందని, ప్రజా భవన్ లో ఎన్ ఆర్ ఐ సెల్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం 4 ఏండ్ల లో 16 వేల కోట్లు రుణ మాఫీ చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలం లో 18 వేల కోట్లు రుణ విముక్తి చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 30 వరకు నిర్వహించే రైతు పండుగలో రైతులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి , నాయకులు బాల ముకుందం, గడ్డం నారాయణరెడ్డి, చెరుకు జాన్, చిత్ర నరేశ్, రాజేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రవీందర్రావు, గుంటి రవి, శ్రీనివాసరావు, శాంతపు రావు, జైరాం సురేశ్ వెంకటేష్ ,రాజు, మోహన్ రెడ్డి ,సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై వర్సిటీలో సమీక్ష
- హాజరైన వీసీ, రిజిస్ట్రార్, ఎమ్మెల్యేలు, ఎంపీ





**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):** వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పరిపాలన భవనం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వీసీ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడా రు. మేం గెలిచిన తరువాత ఎమ్మెల్యేలమంతా కలిసికట్టుగా జిల్లాలో ప్రధానంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం దవాఖాన, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టి సారించామని అన్నారు. అందులో భాగంగా యూనివర్సిటీలో ఈరోజు సమీక్షనిర్వహించామన్నారు. వచ్చే నెల 23న మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుందని, అ రోజు అన్ని రకాల అంశాలపై పూర్తి నివేదికలతో రావాలని, అనంతరం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామన్ మెస్ సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## టమాటా లోడ్ వాహనం బోల్తా...



**కోదాడ(రూరల్),నినాదం 30(నినాదం న్యూస్):** టమాటా లోడ్ తో వెళుతున్న బొలెరో వాహనం పల్టీ కొట్టిన సంఘటన కోదాడ మండలం పరిధిలో చిమిర్యాల క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. స్థానికులు వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు నుంచి జగ్గయ్యపేట రైతు మార్కెట్ కు టమాటా లోడ్తో వెళ్తున్న బొలెరో వాహనం పల్టీ కొట్టింది. ఈఘటనలో బొలెరో వాహనంలో ని టమాటా బాక్సులన్నీ రోడ్డుపై చిందర వందరగా పడ్డాయి. రోడ్డుపై బొలెరో వాహనం పడటంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికుల పేర్కొన్నారు.

## 14న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి



**చౌటుప్పల్, వంబర్ 30 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహతి వైష్ణవి మాట్లాడుతూ డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సత్వర కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశం అని తెలిపినారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. రాజీ మార్గం ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అదేవిధంగా ఎక్కువ మొత్తంలో కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరినారు. కక్షిదారులు డిసెంబర్ 14న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగ చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, కల్చరల్ సెక్రటరీ మొత్తం నరసింహ, కమిటీ సభ్యులు జగతి శేఖర్, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకట చలపతి, గంగాదేవి రవీందర్, పరమేష్, చామట్ల జంగయ్య, ఎండి ఖయ్యూం పాషా, శ్రీశైలం, సత్యనారాయణ, రాఘవేంద్ర, సూపర్నెంట్ నరేష్, పోలీసు అధికారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాంపుల నడుమ దారి పంచాయతీ



మాట్లాడుతున్న చీమలపాడు గ్రామస్తులు



పక్క ర్యాంపు వాళ్ళు తవ్విన గోతులు

- మా వైపు నుంచి లారీలు తిప్పొద్దని చీమలపాడు గ్రామస్తుల పట్టు
- హద్దులు దాటారు... గోతులు పెట్టారు.. ఇసుకు తోడారని ఆరోపణ
- పోలీసుల దృష్టికి దారి గొడవ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో రెండు ఇసుక ర్యాంపుల నడుమ దారి గొడవ తలెత్తింది. వీరాపురం ర్యాంపుకు సంబంధించిన లారీలు తమ వైపు నుంచి నడవద్దంటూ చీమలపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు సంఘటన ప్రాంతానికి వెళ్లి ఆరా తీశారు.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** చర్ల మండలంలో ప్రస్తుతం నడుస్తున్న వీరాపురం ఇసుక ర్యాంపు... త్వరలో ప్రారంభం కానున్న చీమలపాడు ఇసుక ర్యాంపు కమిటీల నడుమ దారి వివాదం తలెత్తింది. రెండు ఇసుక ర్యాంపుల వాళ్ళు కలిసి చర్చించుకొని దారి సమస్య పరిష్కరించుకోవాల్సి ఉండగా రెండు గ్రామాల ప్రజలు పంతాలకు, పట్టింపులకు పోవడంతో వివాదం ముదిరి చివరకు దారి పంచాయతీ పోలీసుల వరకు వెళ్ళింది. వివరాలు ఇలా ఉన్నాయి. వీరాపురం ర్యాంపు సంబంధించిన లారీలు చీమలపాడు దారి మీదుగా వెళ్లొద్దని ఆపడంతో ఇసుక లోడింగ్‌కు వచ్చిన వందలాది లారీలు సి. కత్తిగూడెం – కొయ్యూరు గ్రామాల నడుమ మెయిన్ రోడ్డుపై భారీగా క్యూ కట్టి నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుతోంది. రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోకుండా వచ్చిన వాహనాలు లోడింగ్ చేసుకొని వెళ్ళేలా పోలీసులు చర్యలు చేపట్టారు. సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు చీమలపాడు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్య తెలుసుకున్నారు.

వీరాపురం ర్యాంపుకు సంబంధించిన రేసింగ్ కాంట్రాక్టర్ ముందుగా తమని సంప్రదించకుండా తమ సరిహద్దు నుంచి లారీలు తిప్పడమే కాకుండా హద్దులు దాటి తమ ర్యాంపు పరిధిలోకి వచ్చినిలువెత్తు గోతులు పెట్టి ఇసుకతోడి అమ్ముకుంటున్నారని చీమలపాడు గ్రామస్తులు మీడియా వద్ద తమ ఆవేదన వ్యక్త చేశారు. వీరాపురం ఇసుక ర్యాంపు లారీలు చీమలపాడు దారి వైపు నుంచి వెళ్లకుండా గ్రామస్థులు అడ్డుకోవడంతో లారీలు రోడ్డుపై నిలపకుండా మరోదారి వైపు మళ్ళించాలని సీఐ రాజువర్మ వీరాపురం ఇసుక ర్యాంపు వారికి సూచించారు. హద్దులు దాటిన ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ వారితో జిపిఎస్ సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని చీమలపాడు గ్రామస్తులకు సిఐ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండు ఇసుక ర్యాంపుల కాంట్రాక్టర్లు చర్చించుకుంటే సమస్య ఈజీగా పరిష్కారం అవుతుందని పరిసర గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వడ్డీతో సహా వస్తుంది..
# గుర్తు పెట్టుకో: నయన




దక్షిణాది సినీరంగంలో నయనతార–ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్–నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. 3సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

నినాదం సినిమా


## నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే
# అల్లు అర్జున్



'నన్ను 'ఆర్య'తో స్టార్‌ని చేసింది సుకుమార్. ఈరోజు నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే కారణం సుకుమార్. నా ఎదుగుదలకు కారణం ఆయనే. ఇంత వేడుక జరుగుతున్నా ఆయన రాలేదు. ఇంకా సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. ఇన్ని డబ్బులొస్తాయి. ఇంత పేరొస్తుంది అని లెక్కలేసుకొని చేసిన సినిమా కాదది. ప్రేక్షకులకు ఓ బెస్ట్ ఇవ్వాలి, గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి అని చేసిన సినిమా.

'పుష్ప2' బిగ్గెస్ట్ ఇండియన్ సినిమా అయ్యిందంటే కారణం మీ ఆదరణే.' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'పుష్ప 2'. బ్లాక్‌బస్టర్ 'పుష్ప'కు సీక్వెల్‌గా సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానుంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో బన్నీ మాట్లాడారు. అయిదేళ్ల ప్రయాణం 'పుష్ప'తో స్పెషల్ బాండింగ్ ఏర్పడేలా చేసిందని, బన్నీకి జోడీగా నటించడం, సుకుమార్ లాంటి జీనియస్‌తో పనిచేయడం గొప్ప అనుభవమని కథానాయిక రష్మిక మందన్నా తెలిపారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు.

## వీరమల్లులో పవన్ బిజీబిజీ



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## రామ్‌చరణ్ సినిమాలో
# మీర్జాపూర్ మున్నాభయ్యా



గ్లోబర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేండు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్యా పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేండు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.

# అందులోకి నా భార్యను లాగొద్దు..
## -రాజ్‌కుంద్రా



బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. 'ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741